మీరు అజీర్ణ వ్యాధితో బాధపడుచున్నారా ?
సీజన్ మార్పులవల్ల మీరు అజీర్ణవ్యాధికి గురి అగుచున్నారా—
డైజిటాన్ వాడి మీజీర్ణశక్తిని వృద్ధిచేసుకొనండి.
ఆయుర్వేదపరంగుణపులలో దొరకును
ఉత్పత్తిదారులు :
MAN PHARMA,
P. B. No. 353, VIJAYAWADA—2

ఉదయం
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA
304164
ఆంధ్రపత్రిక
విజయవాడ
బుధవారం
26—9—73
THE ANDHRA PATRIKA
Regd. H. No. 506
FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO
సంపుటం 60
సంచిక : 173
పుటలు : 6
వెల 16 పైసలు

శుభ సమయములకు చక్కని బహుమతులు
ప్రతి బంగారు, వెండి వస్తువు పైగల మా పేరు శ్రేష్ఠతకు పవిత్రతమునకు మీకు హామీ
బాపాలాల్ & కం.
నగలు చేయువారు, నగల అంగడి, మద్రాసు-3.

షట్భాషాత్రపథకం ఆమోదానికి అక్టోబరు 9 న కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 25 : అక్టోబరు తొమ్మిది, లేక పదవ తేదీలలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సభాకాంగ్రెస్ పక్షం సమావేశం ఏర్పాటు కాగలదని, ఆ సమావేశం షట్భాషాత్రపథకాన్ని ఆమోదించిన తర్వాత రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన తీసివేయడానికి తగు కార్యకలాపాలు ప్రారంభం కాగలవని అభిజ్ఞవర్గాలవారి ద్వారా తెలుస్తున్నది.

అక్టోబరు పదమూడు, పద్నాలుగు తేదీలలో యిక్కడ సమావేశమయ్యే పార్లమెంటరీ పక్ష సంఘం సమావేశంలో రాష్ట్రపతిపాలనను తీసివేసి, ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పవలసిందని సిఫార్సు చేసే అవకాశమున్నదని తెలుస్తున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వచ్చేనెల హైదరాబాద్ వచ్చి కాంగ్రెస్ పక్ష సభ్యుల సమావేశంలో మాట్లాడి ఆలోచనలు కూడా అడుగుతున్నవని తెలిసిన వారివల్ల వినవస్తున్నది. శాసన సభాకాంగ్రెస్ పక్షం నాయకుని ఎన్నుకోవడానికి తర్వాత కొన్ని రోజులకు కాంగ్రెస్ పక్షం రెండోసారి సమావేశమవుతుందని, ముందు పథకం ఆమోదింపబడడమే ప్రథమ కర్తవ్యమని కూడా ఢిల్లీనుండి యివాళ తిరిగి వచ్చిన రాజకీయ నాయకుల ద్వారా తెలుస్తోంది.

స్థానికులంటే నిర్వచనం

షట్భాషాత్రపథకంలో ఉద్యోగాల విషయంలో స్థానికులు అనే పదానికి నిర్వచనార్థం వారు చెప్పుకుంటున్నా కేంద్ర ప్రభుత్వం దాని అర్థాన్ని గురించి స్పష్టమైన భావంలోనే వున్నదని తెలంగాణా నాయకులు ఒకరు చెప్పారు.

ఆయన యింకాయిలా అన్నారు : "ఆంధ్రులకు ఉద్దేశకారణాలైన ప్రాంతీయ సంఘం, ముల్కీ నిబంధనలు తెలంగాణా వారికి అవసరం లేదు. ఉద్యోగాలలో స్థానికులకు ప్రాధాన్యం అనే సూత్రం తెలంగాణాలో వున్నది ఆంధ్ర ప్రాంతంలో వర్తింపబడుతోంది. తెలంగాణాలో రక్షణ ఆంధ్రప్రాంతంలో కూడా వుంటుంది. ఇందులో పక్షపాతం అనే మాట రానవసరం లేదు.

"ఆంధ్రప్రదేశ్ అంతటికీ అభివృద్ధి మండలి రావడమేగాక మూడు ప్రాంతాలకు మూడు ఉపసంఘాలు కూడా వస్తున్నాయి. అంటే రాష్ట్రంలో ఏ ప్రాంతంలో వెనుకబడినదనుంటున్నా దానిని తీసివేయడానికి ఏకోన్ముఖమైన కృషి జరుగగలదు.

"ఉద్యోగాలలో కూడా క్రింది ఉద్యోగాలకు జిల్లా స్థాయిలో ఎన్నిక జరుగుతుంది. గెజిటెడ్ ఉద్యోగాలు మొదటి స్థాయివరకు ఆరుసంవత్సరాలు వుంటే మూడింటికి డివిజన్ స్థాయిలోనే వుంటుంది. అవే సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, జూనియర్ ఇంజినీర్లు, తహశీల్దార్ పదవులు, వశ్యశాస్త్రులకు, అడవుల సహాయకన్సర్వేటర్లకు, ముద్రిత్ మేజిస్ట్రేట్లకు కూడా శాశ్వర్థన వుండాలనేదాన్ని ఆమోదించడం జరుగ లేదు.

"అందరికీ న్యాయం, అందరికీ సమానావకాశాలు వెనుకబడిన తనం ఎక్కడున్నా తీసివేయడానికి కేంద్ర సహాయంతో రాష్ట్ర నాయకుల కృషి ఆమోదంగా జరగడానికి అవకాశం ఏర్పడింది.

"కాంగ్రెసేతర పక్షాల వారు ప్రభుత్వం చెప్పినదేనికయినా వ్యతిరేకిస్తున్నారు గనుక షట్భాషాత్రపథకాన్ని కూడా వారు వ్యతిరేకించడంలో ఆశ్చర్యం లేదు. ప్రజాబాహుళ్యం ఉభయ ప్రాంతాలలో రాష్ట్రసమైక్యం, తెలుగు ప్రజల శ్రేయస్సు దృష్టిలో ఈ పథకాన్ని ప్రజలు పూర్తిగా ఆమోదిస్తారని కేంద్రం విశ్వసిస్తున్నది" అని ఆయన వివరించారు.



విజయవాడ బార్ చే కోర్టుల బహిష్కరణ

విజయవాడ, సెప్టెంబరు 25 : విజయవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటును పునరుద్ఘాటిస్తూ, కేంద్రం ప్రతిపాదించిన షట్భాషాత్రపథకాన్ని తిరస్కరిస్తూ నేడిక్కడ కోర్టుల బహిష్కరణ జరిగింది.

ఈ బహిష్కరణోద్యమంలో ప్లీడర్‌గుమాస్తాల సంఘం సభ్యులు కూడా పాల్గొన్నారు.

ఉదయం బార్ కార్యాలయంలో న్యాయవాదులు సమావేశమై షట్భాషాత్రపథకాన్ని పూర్తిగా త్రోసిపుచ్చారు. రాష్ట్ర విభజన ఒక్కటే పరిష్కారం అని ప్రకటించారు.

అటు తరువాత న్యాయవాదులు, ప్లీడరు గుమాస్తాలు బైఆంధ్ర పతాకంతో మమేకంగా వూరేగింపు జరిపి, షట్భాషాత్రపథకానికి విరసన ప్రకటించారు.

బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జాఫీర్ షరీఫ్ సంయుక్త కార్యాచరణ సంఘం నాయకులు యితర కార్యకర్తలు శ్రీయుతులు గొట్టిపాటి మురళీమోహన్, ఏ. బి. రాజేంద్రప్రసాద్ ప్రభృతులు ప్లీడర్ గుమాస్తాల సంఘం నాయకులు శ్రీ కె. ఎల్. నరసింహారావులు ప్రదర్శనలకు అగ్రభాగాన నడిచారు.

నదీలోయ ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతం అభివృద్ధి: సాగర్, తుంగభద్ర పోచంపాడులకు స్థానం

హైదరాబాదు, సెప్టెంబరు 25 : దేశంలోని నదీలోయ ప్రాజెక్టుల కింద ఆయకట్టు ప్రాంతాన్ని అభివృద్ధి ప్రణాళికా కాలంలోగా 450 కోట్ల ఖర్చుతో ప్రత్యేక కార్యక్రమాల క్రింద అభివృద్ధి చేయాలనుకున్నట్టు కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్, నేడిక్కడ విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో నాగార్జునసాగర్, పోచంపాడు, తుంగభద్ర ప్రాజెక్టులు—యీరకంగా అభివృద్ధి చేసే నిమిత్తం ఎంపిక చేయబడినవని ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో రెండు రోజుల పర్యటన ముగించిన ప్రొఫెసర్ షేర్‌సింగ్ గోధుమ పప్పు ధాన్యాలు, బొగ్గులు, ఆముదాలు కొత్త సంకరజాతి వంగడాలని అభివృద్ధి చేసేందుకు, వివిధ పరిశోధనా కేంద్రాలలో జరుగుతున్న కృషి ఎంతో ప్రశంసనీయంగా ఉందని పేర్కొన్నారు.

సగం మేత వరకు నిస్సారం అయిన ఎండు భూములలో సాగుకి, అంతర్జాతీయ సహాయంతో జరుగుతున్న ప్రయోగాలు, చాలా విజయవంతం అయినవాయని ఆయన అన్నారు.

సస్యకారు రైతుల సహాయానికిగాను వచ్చే ప్రణాళికలో ప్రత్యేక ప్రాజెక్టులు చేపట్టాలని సంకల్పించబడిందని తెలియ చేశారు.

ఈ ప్రాజెక్టులు ఆరంభించేందుకు,దేశంలోని 340 జిల్లాలలో, 160 జిల్లాలనీ—వీటిలో అనావృష్టికి లోనయే జిల్లాలు కూడా ఉన్నవి—ఎంపిక చేయటం జరిగింది.

అయిదవ ప్రణాళిక కాలంలో పశుసంపద పెంపు పరిశ్రమ అభివృద్ధికి రు700 కోటు ఖర్చు చేయ సంకల్పించినట్లు కూడా ప్రొఫెసర్ షేర్‌సింగ్ తెలియ జేశారు.

బీహార్‌లో కొత్తమంత్రుల ప్రమాణం: విలేఖరులచే ఉత్సవం బహిష్కరణ

పాట్నా, సెప్టెంబరు 25 : నేటి ఉదయం రాజభవన్‌లో మరో ఆరుగురు మంత్రులు, 16 గురు సహాయ మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ శ్రీ ఆర్ డి. భండారే వీరిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకరణోత్సవాన్ని పత్రికా ప్రతినిధులు బహిష్కరించారు. మంత్రుల పదవీ స్వీకారోత్సవాన్ని పత్రికా ప్రతినిధులు బహిష్కరించడం ఇంత వరకు ఎప్పుడు జరగలేదు.

నేడు కొత్తగా చేరిన మంత్రులతో, శ్రీ అబ్దుల్‌గఫూర్ సాయకత్వంలోని బీహార్ మంత్రి వర్గం సంఖ్య 37కు పెరిగింది.

తమపట్ల పోలీసుల ప్రవర్తనకు విరసనగా పత్రికా ప్రతినిధులందరూ కలిసికట్టుగా ఈ ఉత్సవాన్ని బహిష్కరించారు.

పత్రికా విలేఖరులు పౌర సంబంధాల శాఖ వ్యాసులో రాజభవన్‌కు రాగా, అక్కడ ఉన్న పోలీసు అధికారులు వారిలో ఎవరినీ తాము గుర్తించ లేమని చెప్పి, ప్రక్కకు నెట్టివేశారు. తాము పౌర సంబంధాలశాఖ వాన్‌లో వచ్చామని, విలేఖరులు నెవ్వరినీ పోలీసులు గుర్తించలేకపోతే, పౌరసంబంధశాఖ అధికారిని గాని, ప్రభుత్వ భవనం అధికారినిగాని పిలిపించాలని విలేఖరులు పోలీసులతో చెప్పారు. అంత విలేఖరులను సార్జంట్ మేజరు ప్రక్కకు నెట్టివేయగా, ఇద్దరు విలేఖరులు కింద పడిపోవడం, వారిలో ఒకరు స్వల్పంగా గాయపడడం జరిగింది.

అంత పాట్నాలోని సీనియర్ విలేఖరి తన పేరుచెప్పి, సార్జంట్ మేజర్‌కు చెప్పవలసినదిగా కోరారు. ఆ సమయంలో అక్కడ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ ఉండగానే, ఆ సార్జంట్ మేజర్ కేకలుపెట్టాడు "నీ బుర్ర చితకగొడతాను" అన్నాడు.

అంత ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ ఈ సంఘటన జరిగిన స్థలానికి వచ్చారు. అయినప్పటికీ సార్జంట్ మేజర్ తన కేకలు మానలేదు.

తమతోపాటు రాజభవన్‌కు రావలసినదిగా విలేఖరులకు ముఖ్యమంత్రి నచ్చ చెప్పదానికి ప్రయత్నించారు. కాని తమపట్ల పోలీసుల ప్రవర్తనకు విరసనగా, ఉత్సవాన్ని బహిష్కరించాలని విలేఖరులు అప్పటికప్పుడు నిర్ణయించుకున్నారు. తత్లోగా గవర్నర్ అక్కడికి రావడంతో, ఒక విలేఖరిలేని, విలేఖరులను రాజభవన్‌వద్ద నిందించడం, అవమానం చేయడం రాజభవన్ చరిత్రలో యిదే ప్రథమ పర్యాయమనీ, అందుచేత ఉత్సవాన్ని తాము బహిష్కరిస్తున్నామనీ చెప్పాడు. ఆ తర్వాత విలేఖరులు బయటికి వెళ్లిపోయారు.

రాజభవన్ వద్ద పోలీసుల చర్యను ఖండిస్తూ బీహార్ ప్రెస్ అసోసియేషన్, పాట్నా విలేఖరుల సంఘం తీర్మానించాయి.

—:o:—

అంధ్ర కాంగ్రెస్ ఎం. పి. ల, ఎం. ఎల్. ఎ. ల సభకు ఆటంకం: తెలంగాణా విద్యార్థుల నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 25 :—షట్భాషాత్రపథకాన్ని చర్చించడానికి అక్టోబర్ 1న తేదీన హైదరాబాద్‌లో శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నాయకత్వాన జరిగనున్న ఆంధ్ర కాంగ్రెస్ ఎం.పి.ల, ఎం. ఎల్. ఎ.ల సమావేశం జరగకుండా ఆటంకం పరచాలని తెలంగాణా విద్యార్థి శిక్షణల సమితి సమాజవాది యువజన సభ, తెలంగాణా విద్యార్థి పరిషత్ నిర్ణయించినవి.

హైదరాబాద్, సెప్టెంబరు 25 :ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన అన్ని కాలేజీలు, అనుబంధ కళాశాలకు ఈ నెల 26 నుంచి అక్టోబరు 14 వరకు దసరా సెలవులు ప్రకటించారు.



సిటీ సివిల్‌కోర్టు లాయర్లచే నేడే కోర్టులపై బాయికాట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 25 : సిటీ సివిల్ కోర్టుల లాయర్లు ఆరుసూత్రాల పథకానికి విరసనగా బుధవారం కోర్టులు బాయికాట్ చేయాలని నిర్ణయించుకున్నారు.

శ్రీ ఎ. అనంతరెడ్డి అధ్యక్షతన జరిగిన సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అసాధారణ సమావేశంలో ఇందుకు సంబంధించిన తుది నిర్ణయం జరిగింది.

బార్ అసోసియేషన్ కోశాధికారి శ్రీ ఎస్. చంద్రశేఖర్ ఒక ప్రకటనచేస్తూ ఆరుసూత్రాల పథకాన్ని ఈ సమావేశం ఏకగ్రీవంగా తిరస్కరించినట్టు చెప్పారు. రాష్ట్ర విభజన ఒక్కటే తెలంగాణా ప్రజలకు సమ్మతం కాగలదన్న దృఢనిశ్చయాన్ని కూడా ఈ సభ వ్యక్తం చేసింది.

సిటీ క్రిమినల్ కోర్టుల బార్ అసోసియేషన్ ఒక తీర్మానం ద్వారా డాక్టర్ చెన్నారెడ్డి వైఖరిని సమర్థించారు. రాష్ట్ర విభజనకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రజలకు ఆరుగురు శాసనసభ్యుల విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 25: ఆరుసూత్రాల పథకాన్ని ప్రజలు ఆమోదించాలని కోరుతూ మరి ఆరుగురు శాసన సభ్యులు, అందులో నలుగురు మాజీ—మంత్రులు నేడొక సంయుక్త ప్రకటన చేశారు.

రాష్ట్రాన్ని సమైక్యంగా వుంచాలని కేంద్రానికి గట్టి వాంఛ, సంకల్పం ఈ పథకంలో ప్రస్ఫుటం అవుతున్నదని, ఈ పథకాన్ని న్యాయంగా అమలు జరిపే ప్రయత్నంలో బంధనవర్గాలు ప్రధాని అందను నిలబడగలవనే ఆశా భావాన్ని కూడా వారు వ్యక్తం చేశారు.

రాజకీయ చతురతను, సమరస భావాన్ని వ్యక్తం చేస్తున్న ఈ పథకాన్ని బహిరంగంగా సమర్థించడంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహకరించిన శ్రీయుతులు (బ్రహ్మానంద రెడ్డి పి. వి. నరసింహారావు, బి. వి సుబ్బారెడ్డి— కె. రఘురామయ్య గార్లను ఏకీకృత ప్రకటనలో అభినందించారు.

ఈ ప్రకటన పై సంతకాలు చేసినవారు శ్రీయుతులు అనగాని భగవంతరావు, డాక్టర్ సి.హెచ్. దేవానందరావు, కె. భీమారావు, ఎల్. లక్ష్మణదాస్ (మాజీ—మంత్రులు) ఎం. ఎస్. వి. ప్రసాదరావు, కె. చెన్నయ్య (ఎం. ఎల్. ఎ. లు).

పట్భాషాత్ర పథకానికి 7 గురు తెలంగాణా ఎం పి. ల వ్యతిరేకత

హైదరాబాద్, సెప్టెంబరు 25 : షట్భాషాత్ర పథకం "అమలుకు పూర్తిగా అసాధ్యమైనదనీ, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకి శాశ్వతమైన వినాశాన్ని ఇది సమకూర్చడం లేదనీ" ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ పార్టీకు చెందిన ఏడుగురు పార్లమెంటు సభ్యులు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం సక్రమంగా ఆలోచించి రూపొందించబడినదికాదని, సామటహిక ఏకాభిప్రాయం పేరుతో హడావుడిగా రూపొందించబడిన ఈ పథకం మళ్లీ అయితే రాష్ట్రంలో ప్రస్తుత అస్థిర స్థితిని, అస్థిరత్వాన్నికొనసాగించడానికి మాత్రమే ఉపయోగపడుతుందనివారు విమర్శించారు.

రాష్ట్రంలో నిరంతరం పునరావృతమవుతున్న సమస్యను విభజన ఒక్కటే శాశ్వతంగా పరిష్కరించగలదన్న తమ సుదృఢాభిప్రాయాన్ని వారు పునరుద్ఘాటించారు.

డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, శ్రీయుతులు జె. రామేశ్వరరావు, భీష్మదేవ్, మల్లిఖార్జున్, ఎం. ఎం. పవిడ్, రామకృష్ణారెడ్డి, తులసీదాస్ ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

"ప్రభుత్వం అంటే ప్రజలు, ప్రజలే ప్రభుత్వం ... ప్రభుత్వమే ప్ర...జ...లు ! మరి ఎవరు కారణమో నాకు తెలిసి చావటంలేదు సుమండీ !"

పలువురు ఎం.ఎల్.ఏ.ల మద్దతు

హైదరాబాద్, సెప్టెంబరు 25 : షట్భాషాత్ర పథకం "హృదయపూర్వకంగా" బలపరుస్తున్నామని, దానిని సక్రమంగా అమలు పరిస్తే అది తప్పక ఐక్యత, సౌభాగ్యం, సమానత్వం, న్యాయంతో కూడిన శకానికి దారితీయగలదని శాసన సభ్యులు శ్రీయుతులు టి. పాంచజన్యం, వి. సుబ్బారావు, ఎస్. రామయ్య, శాసన మండలి సభ్యుడు శ్రీ టి. వెంకటప్పయ్య నేడొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ పథకం సక్రమంగా, సమర్థంగా అమలు జరిగేలా చూసేందుకు లెజిస్లేటర్ సంఘం ఒకటి అది పనిచేస్తున్న తీరును అప్పుడప్పుడు సమీక్షిస్తూ వుండగలదని వారు చెప్పారు.

ప్రతిష్టాపరతులయిన యువజనులకు ఉపాధి చూపగల ప్రాంతీయ పరిశ్రమల స్థాపనకు రెండువందల కోట్ల రూపాయలు మంజూరు చేయవలసిందని వారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తూర్పుగోదావరి జిల్లాకు చెందినల యిదు సరు శాసన సభ్యులు శ్రీయుతులు ఎం. ఎస్. పి. ప్రసాదరావు, సి. హెచ్. వెంకటరత్నం, డి. సత్యనారాయణరెడ్డి, జి. మహాలక్ష్మి, శ్రీమతి డి. భానుతిలకం ఒక సమిష్టి ప్రకటన చేస్తూ, షట్భాషాత్ర పథకం, "ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్ర సమగ్రత, ఐక్యత, తెలుగు ప్రజల సమైక్యం పరిరక్షణకు అత్యుత్తమ పథకం" అని పేర్కొన్నారు.

ఈ పథకం "ఉభయ ప్రాంతాయ ప్రజల అభీష్టాలను, ప్రయోజనాలను, మనోభావాలను సంతృప్తి పరుస్తుంది" గనక దానిని ఆమోదించవలసిందని వారు ఉభయ ప్రాంతాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజా ప్రభుత్వం పునరుద్ధరణకు తక్షణ చర్యలు గైకొనవలసిందని వారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మజిస్ ఎం. ఎల్. ఏ. విమర్శ

షట్భాషాత్ర పథకం తెలంగాణా రక్షణలకు చావుదెబ్బ అని రాష్ట్ర శాసన సభలో మజ్లిస్ సభ్యుడు శ్రీ సలాహుద్దీన్ ఒక ప్రకటనలో విమర్శించారు.

హైదరాబాద్, సెప్టెంబరు 25 :మాజీ—మంత్రి శ్రీ జి. రాజారాం నేడు ఢిల్లీనుంచి విమానంలో హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.

వరంగల్లు తపాలా ఆఫీసుకు నిప్పు

వరంగల్లు, సెప్టెంబరు 25 : హనుమకొండ క్రాస్‌రోడ్డు సమీపంలోని తపాలా ఆఫీసుకు నేటి తెల్లవారుజామున ఎవ్వరో అల్లరిమూక, ప్రత్యేక తెలంగాణా ఆందోళనకారులని అనుమానింపబడుతున్నవారు నిప్పు పెట్టారు. కొన్ని రికార్డులు తగులబడినట్టు చెప్పబడుతున్నది.

ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి చేరిన సమాచారం ప్రకారం సంచార పోలీసు దళాల కాపలా కట్టుదిట్టం చేశారు. అప్పు తపాలా ఆఫీసుల వద్ద కాపలా ఉంచారు. కేసును కూడా రిజిస్టరు చేశారు.

జనసంఘ్ ధర్నా ఉద్యమం: పెక్కుచోట్ల వాలంటీర్ల అరెస్టులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 25 : శ్రీ వసేంద్ర ఆధ్వర్యాన పాత నగరంలోని సూజర్ బజార్‌వద్ద 50 మంది జనసంఘం స్వచ్ఛంద సేవకులు, దార్‌మీనార్ నుంచి వూరేగింపుగా బయలుదేరి కిలో బియ్యం రూపాయికిఅమ్మాలనీ, ఆరుసూత్రాల పథకాన్ని తుడిచిపెట్టాలనీ నినాదాలు చేశారు. పోలీసులు కొందరిని స్వాధీనంలోకి తీసుకున్నారు.

ఇక్కడ జనసంఘం కార్యాలయానికి వచ్చిన వర్తమానాన్నిబట్టి పరంగల్లులో శ్రీ ఎల్. ఎస్. రాజు ఆధ్వర్యాన 20 మంది జనసంఘ కార్యకర్తలు ఈ ఉద్యమం సందర్భంలో ప్రదర్శనలు జరపగా వారిని పోలీసులు స్వాధీనంలోకి తీసుకున్నారు. శాసన మండలి సభ్యుడైన శ్రీ రాజు పై పోలీసులు దురుసుగా వర్తించారని జనసంఘ కార్యాలయంవారు ఆరోపిస్తున్నారు.

ఈ ధర్నాల సందర్భంలో గుంటూరులో 22 మంది జనసంఘ స్వచ్ఛంద సేవకులు, పత్తెనపల్లిలో 40 మంది, గిద్దలూరులో42 మంది, ప్రొద్దుటూరులో 11 మందిని పోలీసులు స్వాధీనంలోకి తీసుకున్నారని కూడా ఆ ప్రకటన వివరిస్తున్నది.

శాసనమండలి సభ్యుడు శ్రీ వి. రామారావు ఆధ్వర్యాన రిపబ్లికోర్డ్‌కు ఎదురుగా సత్యాగ్రహం చేస్తారు.

కేంద్రం సహాయం: 4 గురు ఎం. ఎల్. ఏ. ల అభ్యర్థన

హైదరాబాదు, సెప్టెంబరు 25:"రాష్ట్రములోని వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ఉదారంగా సహాయం చేయాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. అంటూ శాసనసభ్యులు సర్వశ్రీ వి. జగన్నరావు) పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) ఎస్. రహమతుఅలీ, జి. ఈశ్వర్ గార్లు నేడొక సంయుక్త ప్రకటన చేశారు.వారి ప్రకటనలో ఇంకా ఇలా వుంది.

"రాజధాని నగరం అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్‌లోని వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి గమ నార్హమైన కార్యక్రమాలకు గాను నిధులను కేటాయించి, ప్రత్యేకమైన కార్యక్రమాలను కేంద్రం అమలు జరపగలదని ఆశిస్తున్నాము. ఇప్పటి వివాద పరిష్కారంగా ప్రజలను సంతృప్తిపరచడానికి ఇదొక మార్గం కాగలదని భావిస్తున్నాము."

కాశ్మీర్ శాసనమండలి ఉపాధ్యక్షుని రాజీనామా

శ్రీనగర్— సెప్టెంబరు 25:జమ్ము—కాశ్మీర్ శాసనమండలి ఉపాధ్యక్షుడు (శ్రీమన్నీలాల్‌శర్మ మండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామాకు కారణాలు వివరించ లేదు. మండలి సమావేశానికి అధ్యక్షుడు లేకుండా పని చేస్తున్నది.

తెలంగాణా ప్రత్యేక కాంగ్రెస్‌వాదుల సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 25 : తెలంగాణా కాంగ్రెస్ ప్రత్యేకవాదుల సంస్థ సర్వ సభ్య సమావేశం అక్టోబర్ 29న డా. చెన్నారెడ్డి అధ్యక్షతన జరుగుతుంది. షట్భాషాత్ర పథకం గురించి ఈసమావేశంలో పరిశీలిస్తారు.

బోలారంలోని రాష్ట్రపతి నిలయం వద్ద సెప్టెంబర్ 22వ తేదీ ఆంధ్రప్రదేశ్ విభజన కోరుతూ జై ఆంధ్ర ఫ్రంట్, తెలంగాణా ప్రజాసమితి ఆధ్వర్యాన ధర్నా జరిగినప్పటి దృశ్యం. సర్వశ్రీ తెప్పటి విశ్వనాథం, గౌతు లచ్చన్న ప్రభృతులను ఈ చిత్రంలో చూడవచ్చు.

(ఎడమవైపు) ధర్నా చేస్తున్న ప్రదర్శకులను రాష్ట్రపతి నిలయం ప్రధాన ముఖద్వారం వద్ద పోలీసులు నిరోధిస్తున్న చిత్రం.

మాజీ కార్మిక మంత్రి అంజయ్య హర్షం

ఈ పథకం న్యాయ సంబంధమైన చిక్కులు కలగకుండా చేసిందని, జిల్లాను ఒక యూనిట్‌గా పరిగణనలోకి తీసుకోవడంవల్ల ఎవరికీ ఎవరూ అన్యాయం చేయజాలరని మాజీ కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నేడు హైదరాబాద్‌లో చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

వీరికు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగాలేదని చెబుతూ, త్వరలో ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్ప గలిగేందుకుగాను ఈ పథకం అమలుకు నాయకులందరూ సమైక్యంగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

—:o:—

సబ్—కలక్టరు ఘెరావో: ఖమ్మం రైతుల చర్య

ఖమ్మం, సెప్టెంబరు 25 : సబ్—కలక్టరు శ్రీ హరినారాయణ కారును గాంధీ చౌక్ సమీపంలో మూడువేలమందికి పైగా రైతులు ఘెరావో చేయగా పోలీసులు వారిని చెల్లాచెదురు చేశారు. వీరు విరివిగా ఎరువుల విడుదలని కోరుతున్నారు.

కార్డిరోజులలోనే మరి కొన్ని ఎరువుల పంపిణీ కేంద్రాలు నెలకొల్పగలమని సబ్—కలక్టరు రైతులకు హామీ చేశారు.(పి. టి. ఐ.



అదృష్ట జీవిత మున్నదా?

తెలుసుకువేరారు కార్డుపై పండుపేరు, సమారువయస్సు, కార్డు వ్రాసేటప్పుడు పేరు, అడ్రసు వ్రాయండి. కేంద్ర జ్యోతిష్య శాస్త్రవిద్యా ఉద్యోగ, వ్యాపారము, వ్యవసాయము, స్త్రీ సుఖం, లాటరీ, అదృష్ట మదియలు వగైరా విషయములతో 12 నెలలకు వ్రాసి రు. 2.75 కు విక్రయించబడును. వంశపారంపర్యంగా ప్రఖ్యాతి చెందిన ఎం. షరీఫ్, జ్యోతిషి, 2 వ లైను పాత్రుని వారితోట, గుంటూరు—1 ఎ.పి.,

---

తూర్పు గోదావరి జిల్లా మునిసిఫ్ కోర్టు

O. S. No. 17 of 1973

వాది: ఎం. వెంకటపతి నాయుడు.

ప్రతివాదులు: 1. ఎం. పెద్ద రామానాయుడు, 2. ఎం. లోకవాధం నాయుడు, 3. ఎం. రాధమ్మ, 4. ఎం. జాలయ్యనాయుడు 5. ఎం. ఉమామహేశ్వర్, 6. కృష్ణవేణమ్మ.

ఐ. పి. సి. 20వ నిబంధన 5వ అర్థరాత్రి ప్రకారం 6వ ప్రతివాదికి దావా నమ్మనులు.

పై దావా విషయమై నీవు కోర్టుకు హాజరుకాకపోతే, యీ దావా 27—9—73న టికి కొట్టివేయబడియున్నది. కాబట్టి నీవు ఆరోజు ఉ. 10 గంటలకు కోర్టుకు హాజరు కావలెను. అట్లు నీవు కోర్టుకు హాజరు కాని పక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానింపబడును.

వి. వి. శుబ్బుగారు,
వాది తరపు అడ్వకేటు.

ఎ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రింది వివరించిన పనులు చేయుటకు పి.డబ్ల్యు.డి. వారి వద్ద రిజిస్టరు అయిన సంస్థలు మరియు పేరుగల ఫరమ్‌ల నుండియు సీలుచేసిన టెండర్లు ఆహ్వానించబడినవి. యీ క్రింది సంతకదారునిచే కోరబడుచున్నది.

క్ర. సం.	పని పేరు	అంచనా మొత్తం	టెండరు ఫారము వెల	ఇ.ఎం.డి.	టెండర్లు స్వీకరించు చివరి తేదీ
		రు.	రు.	రు.	1974
1.	మంచిర్యాల్ వర్క్స్—కొత్తగూడెం ప్రాంతం వద్ద తెల్ల మరియు రంగుల పూతల కార్యక్రమము.	38,800/-	770/-	100	31వరకు
2.	మంచిర్యాల్ వర్క్స్—కొత్తగూడెం ప్రాంతంలో మరియు ఇతర అనేక చిల్లరపనులు.	[illegible]	[illegible]	200	—డిటో
3.	మంచిర్యాల్ వర్క్స్ — రామకృష్ణపురం వద్ద గల 2 క్వార్టర్స్ మిగిలిన కొత్తగూడెం ప్రాంతం వద్ద సెల్లార్‌లతో సహా పెంచుట మరియు ఇందులో మరమ్మత్తు చేయుట మరియు ఇతర అనేక చిల్లర పనులు.	34,000/-	680/-	100	—డిటో
4.	మంచిర్యాల్ వర్క్స్ — రామకృష్ణపురం ప్రాంతంలో తెల్ల మరియు రంగుల పూతల కార్యక్రమము మరల కప్పు వేయుట మరియు ఇతర అనేక చిల్లర పనులు.	[illegible]	[illegible]	100	—డిటో
5.	ఎంప్లాయర్ వర్క్స్ — 3 & 4 క్వార్టర్స్ ప్రాంతంలో తెల్ల మరియు రంగుల పూతల కార్యక్రమము మరల కప్పు వేయుట మరియు ఇతర అనేక చిల్లర పనులు.	[illegible]	[illegible]	100	—డిటో
6.	ఎం & ఆర్ — రుద్రంపూడి ప్రాంతము నందు తెల్ల మరియు రంగుల పూతల కార్యక్రమము మరియు ఇతర అనేక చిల్లరపనులు.	[illegible]	[illegible]	100	—డిటో
7.	ఎంప్లాయర్ వర్క్స్ గౌతంపూడి ప్రాంతము నందు తెల్ల మరియు రంగుల పూతల కార్యక్రమము మరియు ఇతర అనేక చిల్లరపనులు.	26,000/-	520/-	100	—డిటో
8.	ఎంప్లాయర్ వర్క్స్—కొత్తగూడెం ప్రాంతమునందు తలుపులు మరియు కిటికీలు వర్నిషుచేయుట.	20,000/-	400/-	100	—డిటో

1. టెండర్లు తేది 19—10—1973 తేది వరకు అందుకొనబడును.
2. టెండర్లు తేది 22—10—73 వారు మధ్యాహ్నం 12 గంటలకు కొత్తగూడెంనందు తెరువబడును.
3. టెండరు ఫారములు ఖరీదు క్రింద చెల్లించి అకౌంట్సు ఆఫీసరు నెం. III వారి నుండి పొందిన రశీదు దాఖలు పరిచి, తేది 18—10—1973 వరకు పనిదినములలో యేనాడైనను పని వేళలలో అనగా ఉదయము 10 గంటల నుండి సా. 5 గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు (పి), ది ఎస్. పి. కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ (పి.ఒ.) వారి ఆఫీసునుండి పొందవచ్చును.
4. ఎర్నెస్టు సొమ్మును అకౌంట్సు ఆఫీసరు నెం. III, కొత్తగూడెం కాలరీస్ వారి ఆఫీసునందు రొక్కముగా డిపాజిట్ చెల్లించవచ్చును. లేక గవర్నమెంటు సెక్యూరిటీస్‌గా (ఎస్. పి. కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్‌కు తెల్లించబడునట్లు (వ్రాసి) చెల్లించవచ్చును. ఈ ఎర్నెస్టు సొమ్ము రశీదు లేక సెక్యూరిటీలు టెండరునకు జతపర్చి పంపవలెను. మరియు యీ విషయము టెండరుగల పీర్డు కవరుమీద తెలుపవలెను. అట్లు చేయనంతట ఈ టెండరు సరియైనదిగా భావించబడదు. ఎర్నెస్టు సొమ్ము క్రింద నిల్వయున్న బిల్లులు నిర్దుబాటు చేసికొనవలసినదిగా కోరబడు అభ్యర్థనలు గుర్తించబడవు.
5. మైనింగు ప్రాంతములకు మరియు అభివృద్ధి చెందుతున్న ప్రాంతములకు మినహాయింపు చట్టము ప్రకారము వర్తింపబడునట్లు తెలుపబడియున్న కంట్రాక్టు యొక్క జనరల్ కండిషనులలోని 24వ క్లాజును మరియు అపెండిక్సు "బి" ముఖ్యముగా గుర్తింపవలసినదిగా కాంట్రాక్టర్లను కోరడమైనది. (కంట్రాక్టర్ల రేట్లు పై రెండు ప్రాంతములకు సరిపోయినట్లుగా లేనప్పుడు, కంట్రాక్టర్ల వద్దకు పని అభివృద్ధిచెందు ప్రాంతము నందు ఉన్నట్లు భావించి, తమ రేట్లు తెలుపుకొనవలెను. మరియు యీ పనులు మైనింగు ప్రాంతమునకు చెందినవైన యెడల వానిని యింత అవసరాతముతో చేయగలరో ఆ విషయమును కూడా తెలియజేయవలెను.)
6. ఏ కారణములను తెలుపక, యే టెండరునైనా, పూర్తిగా లేక విభాగముగా అంగీకరించు లేక యే టెండర్లనైనా లేక అన్ని టెండర్లనైనా నిరాకరించు అధికారమును యీ క్రింది సంతకముదారు రిజర్వుచేసికొనియున్నారు.
7. టెండరు షెడ్యూలునకు జతపర్చి పంపబడు రిజిస్ట్రేషన్ ఫారమును సక్రమంగా భర్తీచేసి, కంట్రాక్టర్లు ఎస్.సి. కంపెనీ లిమిటెడ్ నందు తమ పేర్లు రిజిష్టరు చేసికొనవలెను మరియు యీ ఫారములు టెండరునకు జతపర్చి పంపవలెను.

జనరల్ మేనేజరు,
ఎ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
కొత్తగూడెం కాలరీస్ పి.ఒ.,
ఖమ్మం జిల్లా (ఎ.పి.).

నూతన నటీనటులు కావలెను

సినీస్థాయిధారీ సంస్థ కుమారి నటీనటులు తదితరులందరూ కావలెను. వివరములకు మీ అడ్రసు గం20 పైసల పోస్టు కవర్పు సంపవలెను. ఎన్నికైన వారి పేర్లు ఆంధ్రపత్రికలో ప్రకటించబడును.

S N, D. co. (Regd) B O, Ongole AP)

MACHINERY

"మోడి" యంత్రములు ఇప్పుడు "ప్రారంభపు చెల్లింపులేనట్లే" యగు నులభపైన ఇతర పైర్ పర్చేస్ పద్ధతులు మీదను లభించగలవు. వెల్డింగ్ (ట్రాన్స్‌ఫార్మర్లు, లేతులు), పింటింగ్ బాండుషీ మినములు శ్రేష్టమైనవి! సరసమైనవి! వేలాది సంఖ్యలో దక్షిణాఫ్రికాలో పనిచేస్తున్నాయి, 5 రోజుల్లో మోడి. వెంటనే డెలివరీ చేయబడును

Modi 28/E Post Office St Madras-1

రూ 15/- లలోనే రేడియో

మా నావల్ స్కీమ్ క్రింద మీరు బ్యాటరీ సెల్సుతో పనిచేసే పాకెట్ ట్రాన్సిస్టర్ పొందవచ్చును. పార్టులు జపాన్‌లో తయారుచేయబడినవి. వార్తలు, సంగీతం వినండి. ప్రపంచంలో ఎక్కడైనను స్థానికంగా పోస్టేజి రు. 3/—వి.పి.పి పార్సిలుకు వ్రాయండి. ఆమోదింపబడక పోతే ధర తిరిగి చెల్లించబడుతుంది.

BUNTY RADIOS (B-23)
Durgiana, Amritsar.

కావలెను

ఆంధ్రప్రదేశ్‌లోగల ఒక సిమెంటు ఫ్యాక్టరీకి సివిల్ మేస్త్రీలు కనిసము ఎస్. ఎస్. ఎల్. సి. లేక మెట్రిక్ అర్హతతోనూ, కనిసం 5 సంవత్సరములు సివిల్ వర్క్సు నిర్వహణలో ప్రత్యక్ష అనుభవము కలిగియున్న వారు కావలెను. అర్హతలు, అనుభవము, వయస్సు, కావలసిన వేతనము వగైరా వివరములతో ఈ ప్రకటన తేది నుండి 10 రోజులలోగా దరఖాస్తు చేయవలెను. బాక్సు నెం 3075 కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

నోటీసు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్, హైదరాబాద్ సర్వసభ్యసమావేశం, విశాఖజిల్లా, సింహాచలం నందు తేది 30—10—1973న ఉదయం 10 గంటలకు జరుగును గాన సభ్యులకు యిందు మూలముగా తెలియపర్చడమైనది. ఈ నోటీసు ఈ పత్రికలో ప్రచురించుచున్నందున ప్రత్యేకముగా పోస్టుద్వారా పంపబడుటలేదు.

టి. రామసుబ్బారెడ్డి,
సీఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

టెండరు ప్రకటన

ది తెనాలి రూరల్ సైకిల్ రిక్షా పుల్లర్సు కోఆపరేటివ్ సొసైటీ (అన్ లిమిటెడ్) జి.ఆర్. నెం. 39 తెనాలి వారిచే 50 రిక్షాలు తయారు చేయుటకు గాను 30.9.73 వ తేదీ సాయంత్రము గం. 5—00 లలోగా చేరునట్లు యీ దిగువ సంతకము చేసినవారికి అందునట్లుగా టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారములు రు. 1.00 చెల్లించి యీ దిగువ సంతకము చేసిన వారివద్దనుండి పొందవచ్చును.

తెనాలి, 10.9.73. } S. సాంబశివ రావు ప్రెసిడెంటు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. DEN D, II/ KZJ/41/73 Dt. 14—8—72

కాజీపేటవద్ద 40 యూనిట్లు ఆర్.బి. టైపు 1 క్వార్టర్లు (డబుల్ స్టోరీడ్) నిర్మించే పనికి టెండర్లు స్వీకరించే గడువు 28—9—73 గా నిర్ణయించిన టెండర్లు రద్దు చేయబడినవి.

డివిజనల్ ఇంజినీర్,
(డబ్లింగ్) II, కాజీపేట.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది వూళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, వచిత్రవారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై నిలియించుటకు స్టాల్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
తేళనకుర్రు	తూర్పుగోదావరి
కోటిపల్లి	"

మేనేజరు, ఆంధ్రప క

IVవ అదనపుజడ్జి సిటి సివిల్ కోర్టు లో హైదరాబాదు సిసి 611/70

పి. కనకదుర్గాదేవి— వాది

వర్సస్— డాక్టర్ కె. కేశవకుమార్ మరియు యితరులు: ప్రతివాదులు

ఇ. పి. నరసింహారావు (4 వ ప్రతివాది)కి నోటీసు.

వాదిచే దాఖలు చేయబడిన పై దావా 20 అక్టోబరు 1973 కు విచారణ నిమిత్తం పి పోజరు నిమిత్తము వాయిదా అయి వున్నది. ఆ రోజు ఉదయం 11 గంటలకు నీవు స్వయముగా గాని లేక వకీలు ద్వారా గాని పోజరు కావియెడల, ఈ దావా నీ పరోక్షంలో విచారింపబడును.

పి. వెంకటా దిశా స్తి,
వాదితరపు అడ్వకేటు.

3—5—926/19 తేది 22.9.73
హిమాయత్‌నగర్, హైదరాబాదు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు నెం. 4/73-74

ఈ క్రింద తెలియ పర్చిన పనులకు సీలు వేసిన టెండర్లను పి. డబ్ల్యు.డి. (ఆర్ అండ్ బి.), రైల్వేస్, మునిసిపాలిటీలలో రిజిస్టర్డైన కంట్రాక్టర్లనుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఏ. ఏ. ఎస్. ఆర్. టి. సి., విజయవాడ—2 వారిచే కోరబడుచున్నవి. టెండర్లు వీరి కార్యాలయంలో ఈ క్రింద ఆయా పనుల తెరువుగా నూరించిన తేదీలలో సా: 3 గంటల వరకు స్వీకరించి, అదే తేదీలలో సా: 3—30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూల్సు తేది: 1—10—1973 నుండి 1, 2 బిటుములకును తేది: 25—9—1973 నుండి 3 నుండి 11 బిటుములకును ఈ క్రింది సంతకపు దారుని ఆఫీసులో లభించును.

వ.నెం.	పని వివరములు	కాంట్రాక్టు తంపో	ధరావతు	టెండరు షెడ్యూలు ఖరీదు	టెండర్లు తెరుచు తేది
1.	నెల్లూరు వద్ద డిపోకు ప్రవారీగోడ నిర్మాణము.	కే 2	1500	6—00	16—10—73
2.	కావలివద్ద డిపోకు ప్రవారీ గోడ నిర్మాణము.	కే 2	1235	6—00	16—10—73
3.	ఒంగోలు వద్ద ప్రస్తుతం వున్న ఎం. సి. ఆఫీసుకు ఆనుకుని స్టోర్సు కొరకు రెండు గదులునిర్మించుట	కే 2	275	6—00	10—10—73
4.	తిరువూరు వద్ద బస్ స్టేషన్‌లో లేవటరీలు, యూరినల్సు, పెట్టికోటాంక్ నిర్మాణము.	కే 2	285	6—00	— డిటో —
5	జగ్గయ్యపేట వద్ద బస్ డిపోకు ఆర్. సి. సి. రూఫ్‌తో రెండు గదుల నిర్మాణము.	కే 2	415	6—00	— డిటో —
6.	జగ్గయ్యపేట డిపో యార్డ్ నందు బి. టి. వేరింగ్ కోట్ మెయింటెనెన్సు	కే 2	495	6—00	— డిటో —
7.	విజయవాడ— విద్యాధరపురంలో సిబ్బందిక్వార్టర్లలో మంగళూరు పెంకుల రూఫింగ్‌కు మరామతులు.	కే 2	500	6—00	— డిటో —
8.	నిడదవోలులో డిపో యార్డుకు సోలింగ్, మెంటలింగ్ పనులు.	కే 2	310	6—00	— డిటో —
9.	విజయవాడ డివిజన్‌లో బస్ స్టేషన్లకు లేకు కర్రతో, డికోలం రేకులతో తయారు చేసిన బుకింగ్ కౌంటర్లు సరఫరాచేయుట	కే 2	1800	6—00	— డిటో —
10.	భీమవరం వద్ద డిపోకు రీవైరింగ్, ఎలెక్ట్రిఫికేషన్	కే 2	275	6—00	— డిటో —
11.	పాలకొల్లులో బస్ స్టేషన్ యార్డుకు ఎలెక్ట్రిఫికేషన్	కే 2	195	6—00	— డిటో —

రిజిస్టరు కాని కంట్రాక్టర్లు కూడా టెండరు ఫారములు కొనుగోలు చేయుటకు ముందు పాల్సెర్సీ, అనుభవము, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలు పర్చి రిజిస్టరు చేయించుకొనవలెను. ఒరావత్తు డబ్బును నగదుగా ఈ ఆఫీసులో ఏ పని రోజులోనైనను మ. 12.30 గంటలలోపు చెల్లించవచ్చును. 1 నుండి 2 బిటుములకు 16—10—1973 లోపుగాను, 3 నుండి 11 బిటుములకు 10—10—73 మ: 12—30 లోపుగా ధరావతు చెల్లించవలెను. చెక్కులు ఆమోదించరు. ధరావతు చెల్లించనిదే టెండర్లు అంగీకరించరు. ఏ కారణము తెలియ పర్చకనే టెండరును వాయిదా వేయుటకు లేక రద్దు చేయుటకు ఈ క్రింది సంతకపు దారునికి హక్కు గలదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్
వి. కే ఎస్. ఆర్. టి. సి, విజయవాడ.

'మేయూ మనుషులమే' లో జయన

సినిమా

మాయదారి మల్లిగాడు

ప్రముఖ దర్శకుడు, బాక్సాఫీస్‌కి అప్పుడు అయిన ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో రూపొందించిన మరొక రమణీయచిత్రరాజమే "మాయదారి మల్లిగాడు". కథను ఆదుర్తి కామేశ్వరీబాల వ్రాశారు. మాటలను సత్యానంద్ సమకూర్చారు. ఈచిత్రానికి కె. ఎస్. రామకృష్ణ, వాయను, ఆదుర్తి పాటలనే కూర్చును, తోట హేమచబదర్ కళా నిర్వహించారు. సినిమా అనుకరణను ఆదుర్తి సుబ్బారావు చేశారు. ఈచిత్రంలో కృష్ణ నాగభూషణం, పద్మనాభం, రాజబాబు, మంజుల జయంతి, అంజిలీదేవి మాస్టర్‌రాము ప్రధాన పాత్రధారులు. పిల్లకు తోడు కాంతారావు, కృష్ణంరాజు, భూతిపాళ, రామమోహన్ గెస్టుపాత్రలను పోషించారు. శబ్దగ్రహణం కలర్‌లో నిర్మితమైన యీ చిత్రాన్ని ఆదుర్తి భాస్కర్, ఎం. ఎస్. ప్రసాద్ తయారు చేశారు. ఈ చిత్రం దసరా కానుకగా అన్నపూర్ణా ఫిలిం ద్వారా విడుదల అవుతుంది. ఈ చిత్రంలోని పాటలన్నీ హిట్ అయినవి. సంగీతదర్శకుడు ఎవరను కొన్నారు? ప్రేక్షకుల ప్రియతమ సంగీత దర్శకుడయిన కె. వి. మహాదేవన్‌గారే. "మూగ మనసులు" లాంటి విండైన కథనుగొన్న చిత్రం "మాయదారి మల్లిగాడు". ఆగస్టు 24న యీ చిత్రం పెన్సారు అయింది.

ఇదరు వ్రాసిన 'అందరూ దొంగలే'

పల్లవి ప్రొడక్షన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న "అందరూ దొంగలే" చిత్రానికి భమిడి పాటి మాటలను వ్రాస్తున్నారు అని పాటకులకి తెలిపియున్నాము. ఇప్పుడాయనతో బాటు ఆచార్య ఆత్రేయకూడా సంభాషణలను సమకూరుస్తున్నారు. పిక్చర్ టైటిల్సులో ఇద్దండుర్లైన యిద్దరి పేర్లు వుంటాయి. ఈ చిత్రానికి వి. బి. రాజేంద్రప్రసాద్ దర్శకుడు. ముఖ్య పాత్రలను శోభన్‌బాబు, ఎన్వీ రంగారావు, నాగభూషణం, రాజబాబు సత్యనారాయణ ప్రభాకరరెడ్డి— లక్ష్మీ ఆయకుమారి పోషిస్తున్నారు. ఇప్పటి వాతావరణ రీత్యా తయారై నట్లు నిర్మాత ఆనంద్ బాబు చెప్పారు. చిత్రానికి ఎస్.వెంకటరత్నం ఫోటోగ్రఫీ, సంజీవి, హీరాలాల్, ముఖ్యమైన సాంకేతిక వర్గం.

— శ్రీనివాస్.

ఉయ్యూరు ప్రాంతంలో కళాశాల: చెరకు రైతుల తీర్మానం

ఉయ్యూరు, సెప్టెంబరు 25: ఉయ్యూరు పంచదార మిల్లు ప్రాంత చెరకు రైతుల సమావేశం యిటీవల శ్రీ అనుమోలు రాజారావు అధ్యక్షతను జరిగింది. శ్రీ పుట్టగుంట శివరామకృష్ణారావు ఢిల్లీ రాయభార విషయాలు, ఎరువుల పరిస్థితి తదితర విషయాలపై జరిగిన కృషిని వివరించారు. శ్రీయుతులు ఎం. పద్మనాభరావు, బండి వెంకటకృష్ణయ్య, యార్లగడ్డ వెంకటకృష్ణయ్య, పొన్నూరు సుబ్బారావు, వంగల కృష్ణదత్తశర్మ, రామినేని ఏకాంబరం, గన్నే సత్యనారాయణ ప్రసంగించారు. 1973—74 సంవత్సరానికి 9.4 రికవరీపై టన్ను 1కి 100లు కనిన ధర చెరకుకు నిర్ణయించాలని తక్షణం చెరకు పైరుకు ఎరువులు సప్లయి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు వారిని కోరుచూ తీర్మానించారు. అనకాపల్లి చెరకు పరిశోధనా కేంద్ర స్వర్ణోత్సవమును పురస్కరించుకొని శ్రీ వెలగపూడి రామకృష్ణగారి పేర నొక భవన నిర్మాణమునకు టన్ను 1కి యాభై పైసలు విరాళముగానివ్వుటకుతీర్మానించారు. ఉయ్యూరు చెరకు పై రైతుల యాజమాన్యంలో ఒక కళాశాల ప్రారంభించుటకు నిర్ణయించి అందుకు ఉదారముగా విరాళముల నివ్వవలసినదిగా కె. సి. పి. లిమిటెడ్ ఫ్యాక్టరీ వారిని, స్థానిక ప్రజలను కోరుచూ తీర్మానించినారు.

———:o:———

రేపల్లె తాలూకాలో బంజరు పట్టాలు

రేపల్లె, సెప్టెంబరు 25: రేపల్లె తాలూకా కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ వారు, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘమువారు మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ కొరటాల సత్యనారాయణ నాయకత్వమున వూరేగింపుగా జమాబందీ జరుపుచున్న డి.ఆర్.ఒ.పి.ఎ.ని కలుసుకొని, తాలూకాలో పదివేల యకరముల బంజరు భూమి కలదని, అందు రెండువేల యకరముల లకుమాత్రమే పట్టాలిచ్చారని, మిగిలినభూమిని గూడా భూమిలేని పేదలకు పట్టాలివ్వాలని ప్రభుత్వ రుణములు, ఎరువులు తెచ్చుకొనుటలో పట్టాలులేని పేదలు బాధలుపడుతున్నారని తెలియజేశారు.

రేపల్లె తాలూకాలో ప్రస్తుతమున్న లంక భూములు ఆరు వందల ఎకరములు చల్లపల్లి జమీందారు ఆక్రమంగా ఆక్రమించారని, ఆ భూమి ప్రభుత్వము వారిదేనని హైకోర్టువారు తీర్పు యిచ్చారని, గత 25సంవత్సరములుగ సలుగుచున్న ఈ రైతులకు భూములు లేని పేదలకు పట్టాలిచ్చవలెని కోరారు. పి. ఎ. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బంజరులకు పట్టాలిస్తామనుటకు కార్యక్రమం చేపట్టి ప్రతివారం రిపోర్టును అభివృద్ధిని తెలుపుచు పంపవలెనని తాసీల్దారులో చెప్పారు.

———:o:———

ఇద్దరు తిరువూరు వర్తకులకు జరిమానా

విజయవాడ, సెప్టెంబరు 25: ప్రభుత్వ ముద్రలు లేని తూకాలు, కొలతల పరికరాలను వర్తక అవసరాలకు ఉపయోగించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ తూకాలు, కొలతల శాసనంలోని నిబంధనలను ఉల్లంఘించినందుకు, వర్తకం జరిగేచోట తనిఖీ సర్టిఫికెట్‌ను ప్రదర్శించనందుకుగాను తిరువూరుకు చెందిన శ్రీ జ్వా నరసింహారావు, శ్రీ మద్దిబోయిన సుబ్బారావుకు తిరువూరు జుడిషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ జి. వి. నరసింహారావు నేడు మూడేసి వందల రూపాయలు చొప్పున (మొత్తము ఆరు వందల రూపాయలు) జరిమానా విధించారు.

విజయవాడ రెండవ సర్కిల్ తూకాలు, కొలతల ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. కోటేశ్వరరావు ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

ధరల పెరుగుదలకు నిరసనగా పికెటింగ్:

ప్రజలకు జనసంఘం నాయకుని విజ్ఞప్తి

చీరాల, సెప్టెంబరు 25: ధరల పెరుగుదలకు నిరసనగా సెప్టెంబరు 26వ తేదీన యిక్కడ జరిగే పికెటింగ్‌లో పాల్గొనవలసిందని భారతీయ జన సంఘం రాష్ట్రశాఖ సంఘటనా కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు నిన్న యిక్కడ జరిగిన సభలో ప్రజలను కోరారు.

ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల నంబించడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న అస్తవ్యస్తపు ఆర్థిక విధానం, అవాస్తవికమైన ప్రణాళికలు, అమితంగా నోట్లు చెలామణి కారణాలని ఆయన విమర్శించారు.

శ్రీ కె. శ్రీరామమూర్తి సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. సత్యనారాయణ, ఎన్. చంద్రశేఖరరావు కూడా ప్రసంగించారు. (స్వ.వి.)

———:o:———

ప్రత్యక్ష చర్యకు బాపట్ల ఉపాధ్యాయుల నిర్ణయం

చీరాల, సెప్టెంబరు 25: తమ జీతాలు, ఆగస్టు నెల జీతాలను వారం రోజులలోగా చెల్లించకపోయినట్లయితే ప్రత్యక్ష చర్యకు దిగాలని బాపట్ల మునిసిపల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నిర్ణయించారు. ప్రావిడెంట్ ఫండ్ సొమ్మును ప్రావిడెంట్ ఫండుకు జమకట్టడం లేదన్న భయాన్ని కూడా వీరు వ్యక్తం చేశారు. ప్రభుత్వము గ్రాంట్సును విడుదల చేయడం లేదని మునిసిపల్ అధికారులు చెప్పారు.

కావలెను

కస్తూరిబాయి స్కూల్ స్కూల్ ఇండస్ట్రీస్ రిజిస్టర్డు No. T/N/E 269. SS1/ 1973 పిఠాపురం, జాండ్రపేట (పోస్టు) వీరాల, ఒంగోలు జిల్లా

1. క్లర్కు— కమ్— టైపిస్టు, 2. స్టోరు కీపర్లు, 3. స్టోరు అటెండెర్లు, 4. ఆఫీసు అటెండర్లు, 5. మాపర్ కైజర్లు (పైప్సు) టెక్నికల్ అసిస్టెంటులు. (L.M.E. or L.E.E) 7. కెమిస్టులు (ప్లేస్టరులవ్ పారిస్&పైనాట్ తయారు చేయుట యందు అనుభవమున్న వారికి ప్రాధాన్యతయివ్వబడును. 8. లేబరేరు అటెండర్లు, 9. ఎలక్ట్రీషియన్లు, 10. స్టోకర్లు, 11. కిలన్‌అపరేటర్లు, 12. క్యూరర్లు, 13. రోస్టర్లు 14. మిల్లర్లు, 15. మిల్లరు అటెండర్లు, 16. మోల్డర్లు, 17. పేకర్లు, 18. టోటమాలీలు, 19. స్వీపర్లు 20. నైటు వాచర్లు.

10 నుండి 17 వరకు :— ఈ వృత్తులకు ఎన్నికయైన అభ్యర్థులకు 12 నుండి 24 వారములు శిక్షణ యివ్వబడును. శిక్షణ కాలమందు అభ్యర్థులకు స్టైపండు యివ్వబడును. నియమములు దరఖాస్తు ఫారములకు రు. 2/— (రెండు రూపాయలు (పని ఆర్డరు మాత్రమే) పంపవలెను. లేదా ఆఫీసు వద్ద అన్ని రోజులలో ఉదయం 8 గం. నుండి 12 గం. వరకు సాయంత్రము 3 గం. నుండి 5 గం. వరకు రెండు రూపాయలు చెల్లించి పొంద వచ్చును. సక్రమముగా నింపిన దరఖాస్తులు 25.10.1973 లోపు "పర్సనల్ ఆఫీసర్" కస్తూరిబాయి స్మాల్ స్కేల్ యిండస్ట్రీస్‌కు అందవలెను. ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ వృత్తులకు దరఖాస్తు చేయునపుడు వేరు వేరు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తు దారులు యింటర్వ్యూకు పిలిచినపుడు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను.

S. Ramaiah L. A. C
Personal Officer

తల నొప్పా?

బలీయమైన మరియు విశ్వసనీయమైన

అనాసిన్

సత్వర నివారణ కల్గిస్తుంది

జలుబులు మరియు ఫ్లూ వల్ల కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పని చేస్తుంది.

అనాసిన్

భారతదేశపు
ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి

Regd. User of TM: Geoffrey Manners & Co., Ltd.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ - నీటి వారుదల విభాగము

టెండరు నోటీసు నెం. 16047 తేది 12-9-73

ఈ దిగువ నుదహరించినపనులకు సీలువేసిన టెండర్లు గవర్నమెంటు ఆర్డరు నెం.ఎం.ఎస్.1077 తేది 10—7—67 ప్రకారము రిజిస్టరుకాబడిన క్లాసు II మరియు ఆపై కాంట్రాక్టరులు మరియు గుర్తింపబడిన సంస్థలనుండి ఈ కార్యాలయమునుండి పొందినట్టి ఫారములలో కోరబడుచున్నవి.

సీలువేసిన టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు పి.డబ్ల్యు.డి. వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం—2 వారి కార్యాలయమున తే 1—11—73ది సాయంకాలము గం. 3—00 ని.ం లోపుగా అందునట్లుగా పంపింపవలెను. టెండర్లు అదేరోజున సాయంకాలము గం. 4—00 ని. లకు హాజరైన టెండరుదార్లు లేక వారి ఏజంట్లు సమక్షమున తెరువబడును.

టెండరు పత్రములు ఖరీదు ప్రభుత్వ ఖజానాలో పి.డబ్ల్యు.డి. III అకౌంటెంటెన్సు హెడ్‌లో మహాద్రిగడ్డ రిజర్వాయరు డివిజను నెం. 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు— మహారాణిపేట, విశాఖపట్నం—2 వారిఖాతాకు జమపడునట్లుగా చలానుద్వారా చెల్లించవలెను. వరుసచలాను టెండరుపత్రము కొరకైన ధరఖాస్తునకు తప్పనిసరిగా జతపర్చవలెను. టెండరుపత్రముల కొరకు ఖరీదు మనియార్డరు, డిమాండు డ్రాఫ్టులు రూపములలో అంగీకరించబడవు. టెండరు పత్రముల కొరకు ధరఖాస్తులు తే 18—10—73ని దాటి చేరిన సాధారణముగా అంగీకరింపబడవు.

టెండరు పత్రముల ఖరీదు ఒకసారి చెల్లించినచో ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు. టెండరు పత్రములు పోస్టుద్వారా పంపబడవు. టెండరుదారు స్వయముగా వాటిని ఏ కార్యాలయము నుండి అందుకొనుటకు తగు ఏర్పాటులు చేసుకొనవలెను.

క్లాసు II మరియు ఆపై కాంట్రాక్టర్లుగా నమోదు అయినట్లు బుజువుపత్రము టెండరు పత్రములకొరకు పెట్టు ధరఖాస్తునకు జతచేయవలెను. లేదా కనీసము టెండరు పత్రములు పొందుకాలమునందైనను హాజరు పరచవలెను. లేనియెడల టెండరు పత్రములు ఇవ్వబడవు. తే 27—10—73ది తరువాత టెండరు పత్రములు ఇవ్వబడవు.

ధరావతు సొమ్ము రు 10,000 —లు మాత్రము తప్పనిసరిగా డిమాండ్ డ్రాఫ్టులోగాని — ట్రజరీ చలానారూపములో గాని ఉండవలెను. మిగిలిన ధరావతు సొమ్ము బ్యాంకు గ్యారంటీ రూపములో ఉండవచ్చును. ఈ బ్యాంకు గ్యారంటీపై స్టేటుమెంటులో వాల్సనకాలములో నుదహరించిన స

...లశంకరు
త్వరగా
...మ్మకమైన
...డన్‌సా
...రేపనముతో
...ను పొందండి
...శస్త్రచికిత్స
...సరములేదు!
Bensons-2141-TEL

ఆగండి!
ఒక్కసారి
...ఆపి వినండి!
...రేమీ వినిపించకపోతే
...షో రూముకు వెళ్ళండి
...ప్రకటన వినిపించేటట్లు చేస్తాము
...22—2 బ్యాండ్ల సెట్టు
...కో స్వల్పము.రూ.140+ఎక్సైజు
...స్థానిక పన్నులు అదనము.
...లేదను కేసు లభిస్తుంది.
Shilpi TR 28/73 TEL
LEVISION RADIO
...డు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లకు
...టర్లు: అసోసియేటెడ్ ఏజన్సీస్.
...2, భారత్ బిల్డింగ్స్, 2/18,
...కార్నర్—16. ఎం. జి. రోడ్,
...రం, హైదరాబాద్—1,
...201/2. చిరాగ్ అలీ లేన్.

అమెరికా యాత్ర సత్ఫలితాలు : భుట్టో ప్రకటన

న్యూయార్క్, సెప్టెంబరు 25: పాకిస్తాన్ ప్రధాని శ్రీ భుట్టో అమెరికా పర్యటనను ముగించుకొని నిన్న స్వదేశానికి బయలుదేరారు. అమెరికాతో ప్రాథమిక రాజకీయ ఆవగాహన పట్ల తమ పర్యటన ఎంతో అభివృద్ధిని సాధించిందని శ్రీ భుట్టో పేర్కొన్నారు.

అమెరికా ఆయుధ సరఫరాపై చాలకాలంగా ఉన్న నిషేధాన్ని ఎత్తి వేయించడానికి తాము చేస్తున్న కృషిని గురించి బహిరంగ ప్రచారం జరిగిందంటూ, యదార్థం చెప్పాలంటే భారత్, పాకిస్తాన్‌ల మధ్య 1962లో వచ్చిన సరిహద్దు వివాదం నాటినుంచి ఉభయ దేశాల మధ్య తలఎత్తిన సమస్యలన్నిటిని గురించి తాము ప్రస్తావించదలిచామన్నారు.

ఈ నెల 16 వ తేదీన హైదరాబాదులోని రాష్ట్రపతి నిలయంలో సుప్రసిద్ధ రంగస్థల నటుడు గాయకుడు శ్రీ కె. రఘురామయ్యను శ్రీ వి.వి. గిరిగారు సన్మానించినప్పటి చిత్రం.

ప్రజలకు సవాలు : రాష్ట్ర స్వతంత్ర పార్టీ ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 25: స్నేహపూర్వకమైన విభజనను కోరుతున్న ఆంధ్ర—తెలంగాణా ప్రజలకు ఈ ఆరు సూత్రాల పథకం ఒక సవాలువంటిదని, ఉభయప్రాంతాల ప్రజలు సమైక్యతతో, దృఢ సంకల్పంతో తమ అంతిమలక్ష్యమైన ప్రత్యేక రాష్ట్రాల సాధనకు పోరాటాన్ని కొనసాగించాలని ఆంధ్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ సుంకర సత్యనారాయణ నేడొక విజ్ఞప్తి ప్రకటన చేశారు.

స్వప్రయోజనపరులైన కొంతమంది కాంగ్రెస్ రాజకీయవాదులు, ప్రధాని, ఆమె అనుయాయుల వత్తిడితో బయటకు తెచ్చిన ఈ ఆరుసూత్రాల పథకం ఆంధ్ర—తెలంగాణా ప్రజల మధ్య ద్వేషాలు, వైమనస్యాలు శాశ్వతంగా వుండిపోయే దురుద్దేశ్యంతో తటస్థమైన కుతంత్రంగా వుందని కూడా ఆయన ఈ ప్రకటనలో ఉదహరించారు. పేర్పాటు కాంగ్రెస్‌వాదులు దీనిపై సంతకాలు చేయడం ఆంధ్రులను వెన్నుపోటు పొడవడమే నని, ఆంధ్రులపై తెలంగాణా వారిని రెచ్చగొట్టడమేనని కూడా అన్నారు. స్వతంత్ర పార్టీ చెప్పినట్లు 1968లోనే రాష్ట్ర విభజన జరిగి వుంటే ఇటీవలి శోచనీయ చరిత్ర, రక్తపాతం అవసరమై వుండేది కాదన్నారు.

జై ఆంధ్ర—జై తెలంగాణా సమన్వయ సంఘం కార్యక్రమాలలో స్వతంత్ర పార్టీ వారందరూ పాల్గొని, వానిని జయప్రదం చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.

రాడికల్ హ్యూమనిస్ట్ సంఘం వ్యతిరేకత

వీరాలరాడికల్ హ్యూమనిస్ట్ సంఘం నిన్న రాత్రి వీరాలలో సమావేశమై షట్పూత్ర పథకానికి, పదవులు ఆశించి ప్రజలకు ద్రోహం చేసిన నాయకులకు వ్యతిరేకంగా పోరాడవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. (స్వ.వి.)

రేపల్లెలో కోర్టుల బహిష్కరణ

షట్పూత్ర పథకానికి నిరసనగా రేపల్లె న్యాయవాదుల సంఘం, ప్లీడరు గుమాస్తాల సంఘం నేడు కోర్టు పనిని బహిష్కరించింది న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. పశుపతిరావు ఆంధ్రపత్రిక విలేకరికి తెలియజేశారు. (స్వ.వి.)

—:o:—

నక్సలైట్ సోములు అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబరు 25: శ్రీకె సోములు, ప్రముఖనక్సలైట్ నాయకుడు మరిద్దరితో పార్వతీపురం రైలు స్టేషన్ వద్ద, శనివారం తెల్లవారు జామున అరెస్టయినట్టు అధికార రీత్యా ఇక్కడ తెలియవచ్చింది. సోములను పట్టుకున్నవారికి అయిదువేల రూపాయల బహుమతి ప్రకటింపబడివుంది.

ఇంతకు ఒకరోజు ముందు సోముల భార్య, నక్సలైట్ కార్యకర్త, కోర్టులోతనకు తానై స్వాదీనమైనది. (పి.టి.ఐ)

రాజమల్లు సభ్యత్వము ఢిల్లీనుంచి రాక

హైదరాబాద్, సెప్టెంబరు 25: ప్రాంతీ సంఘం అధ్యక్షుడు శ్రీ కోదాటి రాజమల్లు, మాజీ—మంత్రులు సర్వశ్రీ జె. చొక్కారావు, శీలం సిద్ధారెడ్డి, వి. పుర:సోల్లపురెడ్డి, టి. అంజయ్య విమానంలో ఢిల్లీనుంచి నేడు హైదరాబాద్ తిరిగి వచ్చారు.

ఫెడరేషన్ యొక్క 49వ మహాసభలు జరుగుతాయి. అక్కడ ప్రత్యక్ష చర్యలకు సంబంధించి నిర్ణయాలు తీసుకుంటామని ఆయన అన్నారు.

ఢిల్లీలో హరిజన సదర్శకులపై బాష్పవాయువు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: హర్యానా సంపర్క సమితివారు, నేడిచ్చిన కాన్పాట్ ప్లేస్‌లో జరిపిన ప్రదర్శనను చెల్లాచెదురు చేయడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు.

ఈ ప్రాంతంలో 144వ సెక్షన్‌ను ధిక్కరించినందుకు 400 మంది సమితి పలంటీర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

హర్యానా హరిజనులు, తమ నుంచి భూమి స్వాధీనం తీసుకున్న భూములు తమకు ఇప్పించేయాలని కోరుతూ ప్రదర్శనలు చేస్తున్నారు. వీరికి చెందిన ఈ సంపర్క సమితి వలంటీర్లు ఇంత వరకు దేశీయాంగశాఖామంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ గృహం ముందు అరెస్టులకు సిద్ధపడుతూ వచ్చారు. ఇప్పుడు తమ ఉద్యమాన్ని వర్తక కేంద్రమైన కాన్పాట్ ప్లేస్‌కు నేటినుంచి మార్చివేశారు.

షోలాపూర్ స్థానే గుంతకల్‌ను ద.మ. రైల్వేలో కలపాలి: రైల్వేమజ్దూర్ సంఘం కోరిక

విజయవాడ, సెప్టెంబరు 25: సోలాపూరు డివిజనును దక్షిణమధ్య రైల్వేనుంచి తీసి, మధ్య రైల్వేలో కలిపివేయాలన్న కోరికను బలపర్చిన దక్షిణమధ్యరైల్వే మజ్దూర్ యూనియన్, దాని స్థానే గుంటకల్ డివిజన్‌నుదక్షిణ మధ్య రైల్వేలో కలిపివేయాలని కోరుతున్నట్లు యీ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. వి. కె. చైతన్య నేడిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు.

ఈ కోరికను సమర్థిస్తూ శ్రీ చైతన్య చెపుతున్న కారణాలలో ముఖ్యమైంది. దక్షిణ మధ్య రైల్వే సోలాపూర్ మినహాయిస్తే మూడు డివిజన్‌లలో మరీ మనుగడకు చాలని వ్యవహారంగా మారిపోతుంది. అటు ప్రక్క దక్షిణ రైల్వేలో గుంటకల్ డివిజన్ మొదట దక్షిణమధ్య రైల్వేలో కలుపవలెనుకుంటూనే తీసుకుపోయి దక్షిణరైల్వేలోకలిపి వేసింది. కనుక అది పోయిన దక్షిణ రైల్వే నిర్మాణ చట్రంలో 'అస్తవ్యస్తత' ఏమీరాదుకాగా, యిప్పుడుగుంతకల్‌లోనిమీటర్‌గేజి411కిలోమీటర్‌లు దక్షిణ మధ్యరైల్వేలోనే వున్నది. ఈ నాయకుడు చెప్పినదాన్ని బట్టి ఢిల్లీలో యీ నెల 5 వ తేదీన 20 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంట్ సభ్యులు గుంతకల్‌ను దక్షిణ మధ్యరైల్వేలో విలీనం చేసి, సోలాపూర్‌ను మినహాయించమని రైల్వే మంత్రి శ్రీ మిశ్రాకు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ విజ్ఞప్తికి ఆంధ్రలోని ఎం. ఎల్. ఏ. లు, వాణిజ్య మండలులు, యితర ప్రజా సంస్థలు చేయూతనివ్వాలని రైల్వే మజ్దూర్ యూనియన్ విజ్ఞప్తి చేస్తున్నది.

ఇదంతా యిలా వుండగా, రైల్వే డిప్యూటీ మంత్రి శ్రీ ఖురేషి ఆధ్వర్యంలో ముగ్గురు మహారాష్ట్ర ఎం. పి. లతో నేర్పాటైన సోలాపూర్ పరిశీలక కమిటీ నివేదిక ఒక నెల రోజుల్లో పూర్తి కాగలదని, దరిమిలా సోలాపూర్ డివిజన్ ఎట్లాగైనా మధ్యరైల్వేకు దత్తం కాగలదని, యీ యూనియన్ నాయకులు భావిస్తున్నారు.

ఇక రైల్వే విద్యుద్దీకరణ పథకాన్ని లోగడ అనుకున్నట్లు కాక, గూడూరు— మద్రాస్, విజయవాడ— గూడూరు అనే రెండు ముక్కలుగా చేసినందువల్ల మరో రు. 60 లక్షల అదనపు వ్యయం కాగలదని, పైగా పథకం కాలపరిమితి కూడా బాగా ఎక్కువ కాగలదని, శ్రీ చైతన్య తమ యూనియన్ కనుగొన్నదని, యింకాఅనేకఅంశాలలో చిక్కులు తలఎత్తుతాయి కనుక రైల్వే బోర్డు యీ విద్యుద్దీకరణను రెండు ముక్కలూ చేయాలన్న నిర్ణయంపై పునః పరిశీలన చేయాలని కోరుతున్నామని చెప్పారు.

కమిషన్ విషయంలో ఢిల్లీలో యీ నెల 6 నుంచి 20 వ తేదీ దాకా జరిగిన చర్చలలో అదనపు పెట్టుబడి పెట్టవలసిన అన్ని అంశాల మీద ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేయలేదని కేవలం యిదివరకటి కనీస వేతనమైన 185 రూపాయలకు మరో 11 రూపాయలు జోడించటానికి మాత్రం అంగీకరించిందని శ్రీ చైతన్య చెప్పారు.

ఇక జీతాలకు కరువుభత్యానికీ, యింక్రిమెంట్‌లలో గల వ్యత్యాసాలకు సంబంధించి కేంద్రం చర్చల ద్వారా అంగీకారానికి రాదన్న నిస్పృహ తమరైల్వే మజ్దూర్ యూనియన్‌కు కలిగిందని, ప్రత్యక్ష చర్య తప్పదనే అభిప్రాయానికి రావలసి వచ్చిందని కూడా శ్రీ చైతన్య అన్నారు.

అక్టోబర్ 15 నుంచి 20 వ తేదీదాకా సికింద్రాబాద్‌లో అఖిలభారత రైల్వేమెన్

బెంగుళూరులో విద్యార్థులపై బాష్పవాయువు ప్రయోగం

బెంగుళూరు, సెప్టెంబరు 25: విధాన సౌధానికి సమీపంలో ఆర్. సి. కాలేజి ఆవరణ నుండి విద్యార్థులను చెదర గొట్టడానికి పోలీసులు నేడు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు.

పదేపదే తాము హెచ్చరించినప్పటికీ దారే పోయే వాహనాల పై విద్యార్థులు రాళ్లు రువ్వడం సాగించారని పోలీసులు చెబుతున్నారు.

అంతక్రితం వ్యవసాయ కళాశాల వద్ద సిటీ బస్సుకు విద్యార్థులు నిప్పంటించారు.

ఇవాత నగరంలో అనేక ప్రాంతాలలో విద్యార్థులు వాహనాల పై రాళ్లురువ్వినట్లు తెలిసింది. పోలీసులు లాఠీలు ప్రయోగించి ఎక్కడా విద్యార్థులు గుంపులు గుంపులుగా చేరకుండా చూశారు. విద్యార్థి పరిషత్‌కు చెందిన ఒక లా కాలేజి విద్యార్థిని అరెస్టు చేశారు.

రు. 40 వేలు చోరీ

కొచ్చిన్, సెప్టెంబరు 25: జాతీయం చేసిన బ్యాంకులలో ఒకటి అయిన కెనరా బ్యాంకు స్థానిక బ్రాంచిలోని క్యాష్ కౌంటర్ నుంచి నిన్న సుమారు 40 వేల రూపాయలు కనపడకుండా పోయినట్లు తెలుస్తున్నది. మధ్యాహ్న భోజన విరామసమయంలో క్యాషియర్ గదిలోకి ప్రవేశించినట్లు అనుమానించబడిన ఒక వ్యక్తిని, పోలీసులు వెంటనే విచారణ కస్టడీలోనికి తీసుకొన్నారు.

మద్రాసు, సెప్టెంబరు 25: త్రిచూర్ నుంచి సముద్రంలో చేపలు పట్టడానికి యీ నెల 19న వెళ్లిన 35 మంది జాలరులలోను 9 మంది తిరిగివచ్చారు. మిగిలినవారు సముద్ర ప్రవాహంలో కొట్టుకొనిపోయి ఉంటారని భావిస్తున్నారు.

పి. వి. కృష్ణా బుక్ డిపో స్థాపకులు
పి. జి. మురుగేశ మొదలియార్
ప్రథమ వర్ధంతి — మమ్మునదా కాపాడు దైవం

: 13-8-1909 : : మరణం: 27-9-1972
ఇట్లు, కుటుంబ సభ్యులు,

హోమియోవతి

హోమియోవతి వైద్య విధానముపై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ యివ్వబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ 27-1-24, ఏలూరు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ—2.

వైద్యము

ఉబ్బస వ్యాధిగస్తులు చిత్రకూట ఉబ్బస నివారణ బుటీని గుర్తించుకోండి. ఇది ఉబ్బసం, పూపిరితిత్తుల వ్యాధి, కోరింత దగ్గు, పూపిరి ఆడకుండడం మరియు గుండె ఆగిపడం వగైరా వ్యాధులన్నింటికి దివ్యౌషధం. తే12.10.73నిండు:పూర్ణిమర్భాతి క్షీరపాయసంతో సేవించండి. ఇంగ్లీషులో వ్రాయండి: Mahatma Tanvasi Ibba Ayurveda Ashram P. O. chitrakut. U. P.

GUARANTEED ELECTRICAL SWITCHES ANCHOR

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

హైదరాబాదు — బెంగుళూరు మధ్య

పగలు నడిచే సూపర్ డీలక్స్ బస్ సర్వీస్ ప్రవేశపెట్టబడినది

తేది 25 సెప్టెంబరు 1973 నుండి ఈ డైలీ బస్ సర్వీసు ప్రారంభమైనది.

మార్గంలో స్టాపింగులు : కర్నూలు, అనంతపురం, పెనుగొండ, హిందూపూరు

హైదరాబాద్ — బెంగుళూరు

హైదరాబాద్ (సిటీబస్ స్టేషన్) బయలుదేరు వేళ: 6.00గం. బెంగుళూరు రాక: 18-00 గం.

బెంగుళూరు బయలుదేరు వేళ. 6.00గం. హైదరాబాద్ రాక: 18.00 గం.

తలవరి ఛార్జి రు. 40-00, పిల్లలకు (3 నుండి 12 సం॥లోపు) రు. 20 00.

హైదరాబాద్ — బెంగుళూరు సర్వీసు హైదరాబాదులో 19-00 గంటలకు బయలుదేరి బెంగుళూరుకు 7 40 గంటకు చేరు సర్వీసు తేది 26-9-1973 నుండి రద్దుచేయబడినది.

కో-ఆప్‌టెక్స్‌నందు రూపాయి విలువ పెరుగుతుంది



సీతాకోకచిలుకతో సరిపోలగండి!

మీ కో ఆప్‌టెక్స్ షోరూమునందైనా రు. 100/— విలువ గల వస్త్రమునకు రు. 90/— మాత్రమే చెల్లించండి.

దేశమందంతటా గల ప్రతి కో—ఆప్‌టెక్స్ షోరూమునందు సరిక్రొత్త స్టాకులు, ఆధునిక నమూనాలు, చిత్రవిచిత్రమైన రంగులు, అద్భుతమైన నేతపనితనంతో నిండుగా గలవు.

అసలైన పట్టు : కాంజీవరం, అరణి, కుంభకోణం.

కళాకళకాడే మాలివస్త్రములు : అద్భుతమైన చీరలు, ధోవతులు, లుంగీలు, మేలైన షర్టులు, గృహాలంకరణలు మరియు తువ్వాళ్లు.

సీతాకోకచిలుక అసలైన 10% వండుగ తగ్గింపు ఇస్తుంది

(తమిళనాడు ప్రభుత్వము యిది భరిస్తుంది)

10% ప్రత్యేక రిబేటు 25 సెప్టెంబరు నుండి 29 అక్టోబర్ 73 వరకు

కో ఆప్‌టెక్స్ చేనేత వస్త్రములు చేనేతే సీతాకోకచిలుక

Criterion CO 2983 B

కో ఆప్‌టెక్స్ రూములలో దేనికైనా తప్పక రండి

* అదోని ఎంపోరియం: రోడ్ నెం. 311, XVII వార్డు, పాత బస్‌స్టాండ్ ఎదుట, అదోని. * చిత్తూరు ఎంపోరియం, రామర్ కోయిల్ వీధి, చిత్తూరు. * చీరాల ఎంపోరియం: ముంతాదారి సెంటర్, మెయిన్ రోడ్, చీరాల. గుంటూరు ఎంపోరియం : త్రివేణి బిల్డింగ్స్, అరండల్‌పేట, గుంటూరు. * గుడివాడ ఎంపోరియం : స్టాల్ నెం: 7, జిల్లా పరిషత్ బిల్డింగ్ పోస్టాఫీసు రోడ్, గుడివాడ. * హైదరాబాద్ ఎంపోరియం: 3—3—42 5 జాలిగూడ, స్టేషన్ రోడ్, హైదరాబాద్. హైదరాబాద్ కో ఆప్టెక్స్ ఎగ్జిబిషన్—కమ్—షోరూమ్స్, సి.ఎల్. ఎస్. బిల్డింగ్, న్యూ సైన్యూర్ కేఫ్ ఎదుట, నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్. * కర్నూలు ఎంపోరియం: 1/24, మెయిన్ బజారు, చౌక్ బజారు, కర్నూలు. * నాగలాపురం ఎంపోరియం: 7—70, బజారు వీధి, నాగలాపురం (వయా) రేణిగుంట, (ఆర్.ఎం.ఎస్.) * నెల్లూరు ఎంపోరియం: డోర్ నెం: 15 569, ట్రంక్‌రోడ్, వినాయక సినిమా హాలు ఎదుట, నెల్లూరు. * రాజమండ్రి ఎంపోరియం : 9—1—25, వాటర్ వర్క్స్ రోడ్, రాజమండ్రి. * తెనాలి ఎంపోరియం: 2—1—27, గాంధీ చౌక్, మునుస్వామినాయుడు వీధి, తెనాలి. * సికింద్రాబాద్ ఎంపోరియం: 4211, స్టేషన్ రోడ్, సికింద్రాబాద్, ఆర్. ఎస్. * తిరుపతి ఎంపోరియం: 11 32, గాంధీరోడ్. తిరుపతి. * విజయవాడ గవర్నరుపేట ఎంపోరియం: 27—21—14, కాళేశ్వరరావు రోడ్, గవర్నరుపేట, విజయవాడ—2. * విజయవాడ పార్కురోడ్ ఎంపోరియం : 11—31—28, పార్కురోడ్, విజయవాడ—1. * మచిలీపట్నం ఎంపోరియం: 90. సట్రాళి మార్కెట్టు, మచిలీపట్నం. విశాఖపట్నం ఎంపోరియం: 25—8—264, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. వరంగల్లు ఎంపోరియం: 8 1050, స్టేషన్‌రోడ్, వరంగల్లు.

విశ్రాంతి పొందండి! చార్మినార్ త్రాగండి.



45* పైసలకు 10

CMVS-91-11

వి ఎస్ టి తయారీ

*సిఫారసు చేయబడిన అధికతమ విక్రయ ధర (స్థానిక పన్నుల అనుసారం)

సెలవు

ఈ 26 వ తేదీ బుధవారం మహాలయ అమావాస్య సందర్భంగా మా కార్యాలయానికి సెలవు. సెప్టెంబర్ 27 వ తేదీ గల పత్రిక వెలువడదు.

మేనేజర్,
ఆంధ్రపత్రిక

గంటల పంచాంగం

శ్రీవిశ్వావసునామసం. భాద్రపద బ.అమావాస్య: 1973వ సం. సెప్టెంబర్ 26 బుధవారం: బుధ : బ. అమావాస్య : రా. 7.24, ఉత్తర: రా. 7.41, వర్జ్యం : తె. 4.03 మొదలు 5.38 వరకు.

1973వసం. సెప్టెంబర్ 27 గురువారం: గురు: ఆశ్వయుజ శుద్ధ. పాడ్యమి: సా.6.36, విష్ణు : సా. 7.36, వర్జ్యం: రా. 3.46 మొదలు 5.24 వరకు..

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరమర యప్రియము తమ మనంబునకగు దా
నొరులకు నవి సేయకుమికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీవిశ్వావసునామసం. భాద్రపద బ.అమావాస్య
బుధవారం

బీహారు మంత్రివర్గం విస్తరణ

బీహారులో పరిశ్రమలకి కొదువ లేకపోయినప్పటికి ఆ రాష్ట్రం దేశంలోకెల్లా వెనుకబడినదిగా పేరు పొందుతోంది. బీహారు వెనుకబడిన తనం ఆర్థిక రంగానికి పరిమితమై లేదు. రాజకీయాలలోకూడా బీహారు చాలా వెనుకబడి ఉండవచ్చు. కొన్ని సంవత్సరాలుగా ఇక్కడి విప్లవకులు స్థిరమైన ప్రభుత్వాలకి దారితీయ లేక పోయాయి. వాలుగు సంవత్సరాల క్రితం. కాంగ్రెస్ రెండుగా చీలిపోయిన తరువాత ఏర్పడిన రాజకీయ పరిణామాలుకూడా బీహారుకు విలకడగా ఉండే ప్రభుత్వాన్ని ఇవ్వ లేక పోయాయి. సాధారణంగా ప్రజాస్వామ్య ఎద్దతుల మీద కాక కాంగ్రెస్ అధిష్ఠానవర్గంగా వర్ణింపబడుతున్న వారిచేత నియమింపబడిన వ్యక్తి బీహారులో కూడా ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చారు. శ్రీ పాండే వర్గానికి వ్యతిరేకంగా కేంద్ర మంత్రులలో ఒకరయిన శ్రీ మిశ్రా వర్గం పని చెయ్యటం మొదలు పెట్టింది కాని కాంగ్రెస్ అధిష్ఠానవర్గంవారు కలుగజేసుకొని శ్రీ పాండే పతనాన్ని కొంత కాలం ఆపగలిగారు. చివరికి శ్రీ మిశ్రా వర్గమే గెలిచినట్లు తోస్తుంది శ్రీ పాండేముఖ్యమంత్రి పదవిని వదులుకొనవలసి వచ్చింది. ఆయన తరువాత అధికారములోకి వచ్చిన వ్యక్తి అంత పెద్ద పేరు మోసిన శ్రీ గఫూర్ అయినప్పటికి అనేక కారణాల వలన ఆయన మంత్రివర్గం కొంతకాలం నిలుస్తుందని కొందరు రాజకీయ పరిశీలకులు ఎదురు చూశారు. శ్రీ పాండే వర్గం వారిని కూడా పదవులలో సంతృప్తిపరచి కొత్త మంత్రివర్గాన్ని బలపరచటానికి ప్రయత్నాలు జరుగుతూ వచ్చాయి. బీహారు రాజకీయాలలో ఇతర కేంద్ర కాంగ్రెస్ నాయకులజోక్యం వేరే లేకపోలేదు. పాటీ శ్రీయుతులు మిశ్రా, పాండేల మధ్య ఉండేది. మాత్రమే కాదు. పదిహేను మంది ఉండే మంత్రి వర్గానికి ఇరవై రెండు మందిని చేర్చి ముప్పై ఏడుగురు మంత్రులని నియమించడమే దీనికి నిదర్శనం. బీహారు శాసనసభలో మొత్తం ఉండే వారి సంఖ్యనిబట్టి ఇది బరువైన మంత్రి వర్గమే అవాలి. ఈ విధంగా ఆ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీలోని వివిధ వర్గాల వారిని సంతృప్తిపరచటానికి కేంద్రంలో ఉండే కాంగ్రెసు నాయకులు ప్రయత్నిస్తూ ఉండవచ్చు. వారి ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో చెప్పటం కష్టం.

కాంగ్రెస్ పార్టీలో పేచీలు తగ్గనంతకాలం ఇటువంటి సర్దుబాట్లు లేక ఏర్పాట్లు అంతగా పని చెయ్యవని మాత్రం భారత దేశం మొత్తం మీద కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్నదంతా స్పష్టంగా తెలుపుతూనే ఉంది. కొందరి రాజకీయావసరాలనుబట్టి ప్రజలు తక్కిన భారాలన్నిటితో బాటు పెద్ద మంత్రివర్గాల భారాన్ని కూడా తమ మీద వేసుకో వలసి వస్తోంది.

10 రాష్ట్రాలలో వ్యవసాయదారుల సర్వీసు సంఘాలు ప్రారంభం

బెంగుళూరు, సెప్టెంబరు 25: వ్యవసాయం గురించిన జాతీయ కమిషన్ సూచించిన సమగ్ర పరపతి సర్వీసులో ముఖ్య భాగంగా పేర్కొనబడుతున్న 34 వ్యవసాయదార్ల సేవా సంఘాలను, ఈ సంవత్సరం 10 రాష్ట్రాలలో ప్రారంభించటం జరిగింది.

వ్యవసాయ పరపతి గురించిన పరిశీలన బృందం అధ్యక్షుడు, కేంద్ర భారీ పరిశ్రమల శాఖమంత్రి అయిన శ్రీ టి. ఏ. పాయ్, గత రాత్రి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ జాతీయం చేయబడిన బ్యాంకులనే నిర్వహించుచున్నదే యీ సంఘాలు వస్తుకారు రైతుల అవసరాలని నిష్పక్షపాతముగా మార్కెటింగ్ వరకు గమనించి శ్రద్ధవహించగలవని తెలియజేశారు.

అంతకు ముందు యీ సంఘాల వ్యవస్థీకరణ, నిర్వహణల గురించి ఒక చర్చా పదబృందానికి ఆయన ప్రారంభోపన్యాసం చేశారు.

ప్రణాళిక సంఘం సభ్యుడు, వ్యవసాయ వ్యవహారాల జాతీయ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ బి. శివరామన్, యీ చర్చలలో ప్రముఖ పాత్ర నిర్వహించుటకై ఇక్కడ వున్నారు.

ఈ సంఘాలు పని చేస్తున్న ప్రాంతాలలో రైతులు ఇకముందే తమ అవసరాల నిమిత్తం ఇతర ఏజెన్సీల సేవల కోసం చూడవలసిన పని లేదు అని శ్రీ పాయ్ వివరించారు.

ఈ సంఘాలు, రైతులలో పొదుపరితనం నిర్వహించుకొనటం బీమా చేసి అలవాట్లను పెంపొందించగలదని కూడా ఆయన తెలియజేశారు.

హైదరాబాద్ మార్కెట్

నెం. 1 కిలో రు. 670—00
" 10 గ్రా రు. 6—80

అకౌంటెన్సీలో భారతీయుల ప్రావీణ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: అకౌంటెన్సీలో భారతీయులు అధికమంది ప్రావీణ్యం సంపాదించే వున్నారు.

ఈ విధమయిన లెక్కల తయారీ పద్ధతి మన దేశంలో వేద కాలంలోనే గాక అంతకు ముందు కూడా ఆచారాలలో వుండేది. ఆనాటి బాబిలోనియన్ సామ్రాజ్య కాలానికి ఇంకా చాలా ముందుగానే మనకు ఈ పద్ధతి బాగా తెలిసి వుండినది.

"భారతదేశంలో అకౌంటెన్సీ వృత్తి పుట్టు పూర్వోత్తరాలు" అనే పుస్తకంలో ఈ సమాచారం పొందుపరచబడింది. దీనిని రచించిన వారు శ్రీ జి. సి. కపాడియా. మన దేశంలో ఈయన ఈ వృత్తిలో చాలా పేరు గాంచారు. ఈ పుస్తకం వంటిది మరొకటి ఇంతవరకు వెలువడ లేదు. "ఫార్టర్డ్ అకౌంటెంట్స్ జర్నల్ట్యూట్" దీనిని వెలువరించింది.

శ్రీ కపాడియా తమ సమాచారానికి కొన్ని ఆధారాలు వేద సాహిత్యం నుంచి ఉదహరించారు. వ్యాపారం పట్ల ఆసక్తి మన సమాజంలో అవాది నుంచి గాడంగా వుండేదని, వర్తక వాణిజ్యాలు పరిశ్రమలు ప్రాచీన భారత దేశంలో వర్ధిల్లినవని ఈయన నిరాకరణ చేశారు. ఒక క్రమ పద్ధతిలో లెక్కలు తయారు చేయడం, రికార్డులు పదులూరా భద్రపరచడం జరుగనిదే ఇటువంటి కార్యకలాపాలు ఇంత పెద్ద ఎత్తున సాగివుండడం సాధ్యం కాదనిఆయన అభిప్రాయపడ్డారు.

నిక్సన్‌కు వోట్లకోసం కెనెడీ ప్రభుత్వంపై అభాండాలు

వాటర్‌గేట్ కమిటీ ఎదుట హెవార్‌హంట్ సాక్ష్యం

వాషింగ్టన్, సెప్టెంబరు 25: 1972 అమెరికా ప్రెసిడెంటు ఎన్నికలలో, కాథలిక్‌ల వోట్లను ప్రెసిడెంట్ నిక్సన్‌కు సంపాదించే నిమిత్తం, 1963 లో దక్షిణ వియత్నాం ప్రధాని న్గో దిన్ దీమ్ హత్య జరగటానికి కెనెడీ ప్రభుత్వం కుట్ర పన్నిందని కల్పించి ఆ అసత్యాన్ని నిజమని బుజువు చేయటానికి వైట్ హౌస్ ప్రయత్నించిందని, వాటర్ గేటు వ్యవహారాల కుట్రదారు అయిన హెవార్డ్‌హంట్, నిన్న సెనేట్ వాటర్‌గేటు కమిటీ విచారణ 7 వారాల విరామం అవంతరం పునరారంభం అయినప్పుడు మొదటిసాక్షిగా సాక్ష్యం పలికారు.

అప్పటిలో ప్రెసిడెంట్ నిక్సన్‌కి ప్రత్యేక సహాయకునిగా వుండిన ఛార్లస్ కోల్సన్, నో దిన్ దీమ్ హత్యతోను ఆయన పాత్ర నో దిన్ న్గో హత్యతోను ప్రెసిడెంట్ కెనెడీకి వీడ్కోలు సందేశం వుందని చెప్పటానికి విదేశాంగశాఖకు సంబంధించిన అనవసరపు కేబిల్స్‌ను తయారుచేయవలసిందిగా తమకి ఆదేశించారని శ్రీ హంట్ పేర్కొన్నారు.

జై ఆంధ్ర సారథ్య సంఘ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 25: జై—ఆంధ్ర సారథ్య సంఘం అక్టోబరు మొదటి వారంలో విజయవాడలో సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించగలదని శ్రీ విశ్వనాథంగారు ఇక్కడ విలేకరుల సమావేశంలో చెప్పారు.

తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం కూడా వారం రోజులలో సమావేశమై ఆరు సూత్రాల పథకాన్ని ఎలా ప్రతిపుటించాలన్న విషయాన్ని చర్చించి నిర్ణయించగలదన్నారు.

ఇందిరాగాంధి నిజాయితీ, నిక్సన్ జిత్తులమారితనం

—ఆస్ట్రేలియాలో అభిప్రాయ సేకరణ ఫలితాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: ప్రపంచ నాయకులైన వ్యక్తులందరిలోకి శ్రీమతి ఇందిరాగాంధి అత్యధికమైన నిజాయితీ కలిగిన వ్యక్తి, అత్యధికమైన గౌరవం చూరగొన్నవ్యక్తి అనిఆస్ట్రేలియావారుభావిస్తున్నారు

ఆస్ట్రేలియాలో దేశ వ్యాప్తంగా జరిగిన అభిప్రాయ సేకరణ జరిగింది. 9 వేర్వేరు విశ్వ లక్షణాలు గలిగిన 9 మంది ప్రపంచనాయకులను ఎన్నుకొనుటకు జరిగిన యీ అభిప్రాయ సేకరణలో పాల్గొన 1900 వోట్ల ద్వారా ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ గాఫ్ విట్లాం అత్యధిక మేధా సంపన్నుడైన నాయకునిగాను అత్యంత ఆకర్షణీయమైన నాయకునిగాను, శ్రీమతి ఇందిరాగాంధి తరువాత నిజాయితీగల నాయకురాలుగాను వ్యక్తం అయినారు.

అభిప్రాయసేకరణ ద్వారా ఆయా ప్రత్యేక లక్షణాలతో ప్రథములుగా వ్యక్తం అయిన యితర నాయకులు ప్రెసిడెంట్ నిక్సన్, చెంగ్కాంగ్ మావో, సోవియట్ ప్రధాన మంత్రి శ్రీ కోసిగిన్, ఫ్రెంచ్ అధ్యక్షుడు శ్రీ పాంపిడో, రొడీషియా ప్రధానమంత్రి ఇయన్ స్మిత్— కెనడా ప్రధాని ట్రూడో బ్రిటన్ ప్రధానమంత్రి ఎడ్వర్డ్ హీత్‌వున్నారు.

పోలు పరితాలు, ఆస్ట్రేలియా ఏకైక జాతీయ వార్తాపత్రిక "ది ఆస్ట్రేలియన్" లో మొదటి పుటలో ప్రచురించబడినవి.

ప్రెసిడెంట్ నిక్సన్ జిత్తులమారితనంలో మిన్నగాఅతి నిర్దయుడైన నిజాయితీ తక్కువ అయిన నాయకుడుగా పరిగణించబడ్డారు.

జిత్తులమారితనం— శ్రీ విట్లాంకీకూడా ఎక్కువగానే వున్నట్లు తేలింది. ఆయన 36 శాతం మేరకు జిత్తులమారిగాను, శ్రీ నిక్సన్ 56 శాతం జిత్తులమారిగాను ఈ అభిప్రాయ సేకరణ ద్వారా పరిగణించబడ్డారు.

రొడీషియాన్ తెందిన ఇయాన్‌స్మిత్ (ఫ్రెంచ్) అధ్యక్షుడు పాంపిడో, సోవియట్, ప్రధాని కోసిగిన్, వీరు అత్యధికంగా కళంకితమైన వ్యక్తిత్వం గల నాయకులుగా ప్రజల్లో పరిగణన పొందుతున్నట్లు తేలింది. శ్రీ స్మిత్ అత్యధికమైన నిర్దయుడుగాను, అత్యంత మొండి లేని అధికార గర్వితుడుగాను— పట్టిన పట్టు విడవని మొండితనం వున్న వ్యక్తిగాన తేలారు. ఇటీవలి ప్రెంచి అధ్యక్షుడు పాంపిడో, మొనగాడు గాను, ఏమాత్రం అదర్శప్రాయుడు కాని వ్యక్తి, గాను— వ్యక్తం అయినారు. శ్రీ స్మిత్ అతి తక్కువ అయిన తెలివితేటలు గలిగిన వ్యక్తిగా కూడా యీ అభిప్రాయ సేకరణలో వ్యక్తం అయినారు.

సదుద్దేశాలు గల నిజాయితీ వ్యక్తిగా శ్రీ ట్రూడో యీ అభిప్రాయ సేకరణలో తెలుగొందారు. అయితే అందరిలోను శ్రీ హీత్ ఎక్కువగా ప్రతిదానికి తేలు. కడు ఆంటూ విరాకరించే నాయకుడుగా వ్యక్తం అయినారు. అదర్శాల జోలికి పోనిట్టి వ్యక్తిగా తేలారు.

చెంగ్కాంగ్ మావో ప్రజల్లో అత్యంత విశిష్ట వ్యక్తిత్వం గల వ్యక్తిగా పేరున్న నాయకుడుగా యిందులో వ్యక్తం అయింది. అందరికంటే ఎక్కువగా పూజలోకి విలోకిగా కూడా ఆయన వ్యక్తీకరించబడ్డారు. అత్యంత నిర్దయుడుగాను, నిక్సన్ తరువాత జిత్తులమారి గాను మావో వ్యక్తం అయినారు.

అందరు నాయకుల అత్యుత్తమమైన తెలివితేటలు గల వారుగా అభిప్రాయ సేకరణలో వ్యక్తం అయింది. తెలివితేటల పరయంలకి శ్రీ విట్లాంకి అత్యధిక పరిగణన — 75 శాతం రాగా, శ్రీమతి గాంధి శ్రీ నిక్సన్‌లకు ఆ తరువాత పరిగణన— 68 శాతం— లోకి వచ్చారు.

——:o:——

వెనుకబడిన జాతుల సముద్ధరణ: ప్రధాని శ్రీమతి గాంధి హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కాంగ్రెసు మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ అడివి వెంకుమంతరావు హైదరాబాద్ పర్యటిస్తోన్న ఉత్తరాంధ్రకు ఛైర్మన్ గారి నాయకత్వమున ప్రదేశ్ కాంగ్రెసు ఉన్నతాధికార సంఘ సభ్యులు (శ్రీ ఎ. చక్రపాణి, ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వేమువరపు వెంకటేశ్వర్లు (రజకజన సేవా సంఘం) ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ ధరణికోట రామలింగేశ్వరరావు (కళావంతుల సంక్షేమ సంఘం) శ్రీ పమిడి శ్రీరాములు (ముదిరాజు సంఘ) శ్రీ ఎర్రపేల్లి గోపాలరావు (యాదవసంఘం, బాపట్ల సంగాయితీనమితి ఉపాధ్యక్షులు) శ్రీ పిల్లట్ల వెంకటేశ్వర్లు (నాయీ బ్రాహ్మణ సంఘం) శ్రీ పంగెపు వెంకటేశ్వరరావు (శాలివాహన సేవాసమితి) శ్రీ షెక్ మీరాసాహెబు (నూర్‌బాష్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రకాశం జిల్లా) శ్రీ గజ్జలకొండ వాగయ్య (రజకజనసేవా సంఘం) సభ్యులు గా గల ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కాంగ్రెసు ప్రతినిధివర్గము అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకర దయాళ్‌శర్మగారిని కలుసుకుని వెనుకబడిన తరగతుల ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు వివరించి వివరి పత్రమును అందజేయగా వెనుకబడిన తరగతుల ప్రజల సముద్ధరణయే కాంగ్రెసు ప్రధాన ఆశయమని తమ సహాయ సహకారములు ఎల్లప్పుడు వెనుకబడిన తరగతుల ప్రజలకు ఉండగలనని వాగ్దానము చేశారు.

అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ వై. బి.దాన్ ఆరవ ఫైనాన్సు కమిషన్ అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కేంద్ర విద్యాశాఖ డిప్యూటీ మంత్రి డి. పి. యాదవ్ గార్లను కూడా కలుసుకొని వివరి పత్రములను అందజేసినట్లు తెలిసింది.

గుంటూరులో నవంబరు మొదటి వారములో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కాంగ్రెసు మహాసభలకు వారిని ఆహ్వానించగా వచ్చుటకు వారంగీకారము తెలియజేశారు.

——:o:——

కొలంబో, సెప్టెంబరు 25: శ్రీలంక తమిళులకు చెందిన తమిళ యునైటెడ్ ఫ్రంట్ అక్టోబరు 2 నుంచి శాసనధిక్కార ఉద్యమాన్ని ప్రారంభించనున్నది.

బాటత్‌నుంచి పొగాకు ఎగుమతి: 72 లో రికార్డు స్థాయి చేరిక

మద్రాసు, సెప్టెంబరు 25: భారత దేశంనుంచి 1972 లో ఏడుము చేయబడిన పొగాకు ఎగుమతి రికార్డు స్థాయిని చేరుకొంది. ఆ ఏడు మన దేశంనుంచి రు. 57.88 కోట్లు విలువ గల 8 కోట్ల కిలోల పొగాకు ఎగుమతి అయింది. 71 లో కన్నా 72 లో సుమారు రు. 17.5 కోట్లు విలువ గల 240 లక్షల కిలోల పొగాకు అధికం గా ఎగుమతి అయింది.

ఒక్క బ్రూనెయ్ పొగాకే రు. 54.66 కోట్లు విలువ చేసే 715 లక్షల కిలోల పొగాకు ఎగుమతి అయిందని పొగాకు ఎగుమతి అభివృద్ధి మండలి వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

71—72 లో 445 వేల హెక్టార్లలో పొగాకు సేకరు. 1972 లో అధిక దిగుబడి కలిగిన రొడీషియా 13.08 కోట్ల కిలోలు పండింది. ఇది రికార్డు ఉత్పత్తి. దీనితో బాటు మొత్తం పొగాకు పంట కూడా రికార్డు స్థాయిని —40.92 కోట్ల కిలోలు— తేరింది. దేశంలో వర్జీనియా పొగాకు ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లోనే పండుతోంది.

భారత్‌నుంచి పొగాకును కొనడంలో 71 వరకు అగ్రగామిగా ఉన్న బ్రిటన్ 72 లో ద్వితీయ స్థానానికి దిగింది. రష్యా రు. 27.56 కోట్లు విలువ గల పొగాకును కొని ప్రథమ స్థానాన్ని ఆక్రమించింది.

ఎమెన్ అరబ్‌రిపబ్లిక్ గత ఏడాది ప్రథమంగా మన పొగాకును కొంది.

బంగ్లాదేశ్‌కు కూడా మన దేశం 80 లక్షల కిలోల పొగాకును ఎగుమతి చేసింది. ఇది జపాన్ కొనుబడికన్నా ఎక్కువ. గతంలో మన మంచి పొగాకు ఎక్కువగా కొన్న తూర్పు జర్మనీ 71 లో అసలు కొనలేదు. కాని 72 లో రు. 76 లక్షలు విలువగల 883 టన్నులు కొంది.

మనదేశంలో పండించి ఎగుమతి చేయడానికి గల అవకాశాలను పరిశీలించడానికి గాను దక్షిణ కొరియా, పిలిప్పీన్స్, తాయ్‌లాండ్, బ్రిజిల్ దేశాలలో పండే వర్జీనియా పొగాకు చిత్రాలను పొగాకు ఎగుమతి మండలి ఎగుమతి చేసుకుంది.

ఆగ్నేయాసియా దేశాలలో పొగాకు పండించే విధానాలను, మార్కెటింగ్ విధానాలను పరిశీలించడానికి ఈ మండలి త్వరలో ఒక సంఘాన్ని పంపుతుంది.

దినఫలం

6-9 1973 బుధవారం

శక సం. 1895 ఆశ్వయుజ మాసం 4

మేషం : ఏ వ్యవహారంలోను బుతరుల మీద ఆధారపడడం తగదు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకు గురి కాగలరు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

వృషభం : మీకు ముందుండు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. విమోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం : మీ మంచితనమే కొన్ని వ్యవహారాల్లో మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం : అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సహాయముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

సింహం : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకున్నట్లుగా నెరవేరతాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. మీతన విషయాలను తెల్సుకొంటారు.

కన్య : ఇది వరకు మీ కార్యక్రమాల్లో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. సాటి వారిలో గౌరవం బాగుంటుంది. విమోద కాలాక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : లాభం రావలసిన వ్యవహారాల్లోని నష్టం రావచ్చును. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

వృశ్చికం : మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి. సహాయముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. బంధువులకు సహాయం చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

మకరం : ఈ దినం మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. విమోద కాలాక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం : కొన్ని వ్యవహారాల్లో అందోళన కలుగుతుంది. సహాయముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. ఉద్యోగంలో ప్రయాణ కలుగుతుంది.

మీనం : భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

మహేష్

ఆకాశవాణి

గురువారం, సెప్టెంబరు 27

హైదరాబాద్— వి(405.4 మీ.)

ఉ:— 6.00 వందేమాతరం 6.04 భక్తి ధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తి పలి 6.55 పాడి— వెంట 7.15 సంగీత పరిచయం 7.30 త్యాగరాజ కీర్తనలు ప్రాంతీయ వార్తలు 7.45 సంగీత

మ:— 12.05 వాద్యసంగీతం 12.45 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 గానమధ

సా:— 5.55 సుభసంధారం 6.30 బాలమిత్ర 7.00 మాటమంతి 7.15 ఇల్లాలి వాకిలి 7.45 చిత్రసీమ 8.00 శ్రోతలవల్లకు జవాబులు 8.15 లలితసంగీతం 8.30 కుటుంబ నియంత్రణ 8.45 జానపద గేయాలు 9.15 గానమధ 9.30. అ. భా. నాటక కార్యక్రమము 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్— బి(214.4 మీ.)

ఉ:— 6.30 వందేమాతరం 7.05 లలిత సంగీతం 7.30 ఫిల్మ్‌గానే 8.10 చిత్రసీమ

మ:— 1.45 వాద్యసంగీత్ 2.00 ఫిల్మ్ గాన్ 2.30 గాత్రం

సా:— 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.40 ఆల్ కి పసంద్ 7.20 పల్లెపట్టు 7.50 వార్తలు 805 రాష్ట్రీయ గీత్ 9.00 నైరంగ్ 10.30 ప్రసారసమాప్తి

విజయవాడ (354.1 మీ.)

ఉ:— 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.45 పాల పనులు 6.55 ప్రబోధం 7.15 సంస్కృత పరిచయం 7.30 వాద్య బృందం 7.40 ప్రాంతీయ వార్తలు 7.45 సంగీత శ్రవణ

మ:— 11.45 చిత్రతరంగిణి 1.05 సితార్ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడిపంటలు 1.20 చిత్రతరంగిణి 2.10 చిత్రతరంగిణి

సా:— 5.55 సుభసంధారం 6.05 ప్రాంతీయ వార్తలు 6.20 చిత్రతరంగిణి 6.30 గ్రామలక్ష్మి 6.45 కబుర్లు 7.00 రస మాధురి 7.15 పంటసీమలు 7.45 యువ భారతి 8.15 యువభారతి 9.30 అ. భా. నాటకం 10.30 ప్రసారసమాప్తి.

మద్రాసు— వి(41 6.4 మీ.)

ఉ:— 5.55 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.00 ఇన్సైపాడల్ గల్ 9.04 చిత్రగానం

మ:— 12.30 మానిలపెయిరిగల్ 12.50 ఫిల్మ్ 1.04 చిత్రగానం 2.10 వాద్య సంగీత

సా:— 6.05 చిత్రగానం 6.30 మానిలపెయిరిగల్ 7.00 చిత్రగానం 7.25 గ్రామీయకలై 9.15 సంస్కృత కార్యక్రమము 10.30 రూపకం 11.04 ప్రసారసమాప్తి.

లేఖలు

ఏమైనా వామిమేటు చేయుట జరుగరాదు.

సురబోయి సువర్ణకుమార్, కవ్వినరు, వేత్తసమాజ , కొయ్యూరు— తూర్పు గోదావరి జిల్లా.

గ్రంథాలయ ఉద్యోగుల స్థితి

ఆర్యా! గ్రంథాలయ ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించి వారి పరిస్థితి మెరుగుపర్చవలసినదిగా ప్రార్థిస్తున్నాను. గ్రంథాలయ శాఖ ఏర్పడి చాలా సంవత్సరాలైనా వారి జీవితం బాగుపడలేదు సరికదా! పెన్షన్, గ్రాట్యుటీ సౌకర్యములు గూడలేవు. గవర్నరు నలపోదారు శ్రీ నరేన్ గారు గ్రంథాలయ ఉద్యోగుల దుస్థితి గమనించి,వారిని ఆదుకొనదగవని ప్రార్థిస్తున్నాను. శాసన మండలి సభ్యులు శ్రీ భుజంగరావుగారు, కోటేశ్వరరావుగారు గ్రంథాలయ ఉద్యోగుల యెడ అభిమానముతో నరేన్‌గార్కి, విద్యాశాఖ డైరెక్టరుగార్కి స్థితిగతులు వివరించినందుకు వారు ఎంతైనా అభినందనీయులు. ప్రభుత్వమువారు తప్పక గ్రంథాలయశాఖ ఉద్యోగులను ఆదుకొనదగవని ప్రార్థిస్తున్నాను.

వి.వి.రమణమూర్తి, శ్రీకూర్మం(పోస్టు) శ్రీకాకుళం జిల్లా.

మా ఊరిలో హాస్పిటలు కావాలి

ఆర్యా, విజామాపాడు జిల్లా ఆర్మూరు తాలూకాలో సుమారు 8000 జనాభాగల రేంజర్ల గ్రామ పంచాయతికి చుట్టూ 10 మైళ్ల దూరంలో ఒక్క హాస్పిటలు లేదు. ఇంత దూరం చికిత్సకు తీసుకువెళ్లడిన రోగులలో చాలామంది మార్గమధ్యలోనే కన్నుమూసిన సంఘటనలు ఎన్నో కలవు. అధికారులు ఇది గ్రహించి మా వూరిలో ప్రాథమిక వైద్య కేంద్రం వంటి దేనైనా ఒకటి వెంకార్పిలరని అశిస్తున్నాను.

ఆర్. నారాయణ గౌడ్, శేరన్ పి. జనార్దన గౌడ్, రేంజర్ల (పో) వయా సాప్ సాగర్, ఆర్మూరు(తా) నిజామాబాద్ (జి)

రాజ్యసభకు-గిరిజనులకు స్థానం

ఆర్యా, రాజ్యసభకు రాష్ట్రానికి ఒక స్థానం వంతున గిరిజనులకు నామినేషన్లను స్వీకరించుట జరుగాలి. ఆ స్థానాలకు దేశ స్వాతంత్ర్యానికి కృషి చేశారని, 1950వ సంవత్సరానికి పూర్వం మాజీ వార్తా పత్రికల సంపాదకులు, లేదా మాజీ వార్తా పత్రిక మేనేజర్లు అని, గిరిజన వ్యక్తి అని జిల్లా కలెక్టరు వారి ధృవపత్రం గలవారిని నామినేటు చేయుట జరుగాలి. ఈ స్థానాలకు మాజీ చట్టసభ్యులను, స్త్రీలను ఎన్నుకోవటం జరుగరాదు.

సురబోయి సువర్ణకుమార్, కవ్వినరు, వేత్తసమాజ , కొయ్యూరు— తూర్పు గోదావరి జిల్లా.

'తిరుమల - తిరుపతి' రేడియో కేంద్రము

ఆర్యా, భాషా రాష్ట్రాలెందుకొచ్చాయో గాని, తిరుపతిలోనుగు (ఆంధ్ర) భాషకు క్షీణదశ పట్టినట్టుంది కాబోలు! ఆంధ్రలో నైతేనేమి, తమిళనాడు సరిహద్దులో నైతేనేమి 'తెలుగుభాష' పోషణలేక అవస్థ పడుచున్నది. రాయలసీమలోని ఆంధ్ర చిత్తూరు మండలపు తెలుగువారుగాని, తమిళనాడు చెంగల్పట్టు మండలపు తెలుగు వారుగాని, సాధారణ రేడియోలలో తియ్యని తెలుగు సినిమాపాటలుగాని, మాటలుగాని సరిగా వినలేమనే మక్కేలేదు.

ఈనాడు మద్రాసు కేంద్రం పూర్తిగా 'తమిళ' పాటలలోనే మునిగితేలుచున్నది. సిలోను కేంద్రములును అంతే. తెలుగు పాటలు వినవోరుకోని ప్రవాసాంధ్రులు, రాష్ట్ర సరిహద్దు ఆంధ్రులు ప్రపంచములో చరిత్రహీనులగుటయా! ఆంధ్రలోని రేడియో కేంద్రాలన్నియు బలహీనమై, ఉండియు లేనివిగానే యున్నవి.

ప్రపంచములోకెల్ల పవిత్ర హిందూ పుణ్యక్షేత్రమైన "తిరుమల— తిరుపతి" యందు కనీసము భారతదేశములోకెల్ల 'మిక్కిలి శక్తివంతమైన రేడియో కేంద్రములేకుండుట కడుంగడు శోచనీయము కాదా! కాన తెలుగు ప్రజానీకం కలసికట్టుగా 'తిరుమల— తిరుపతి" రేడియో కేంద్రాన్ని అతిత్వరలో నిర్మించుకొను చెంతయు నావశ్యకమై యున్నది.

యన్. శ్యామ్, వి. ఆర్. కుప్పం, పిన్ కోడ్ నెం. 517599, చిత్తూరుజిల్లా.

గుడివాడ - యలమర్రు రోడ్డు

ఆర్యా, గుడివాడనుంచి యలమర్రుకు ప్రయాణించు బస్సులు పోవుచున్నవి. కాని ఆ రోడ్డువెంట రోడ్డు కృష్ణా జిల్లాలో ఎక్కడాలేదని చెప్పడం యథార్థం.

ఆబస్సులలో ప్రయాణం చేసేవారు పడే బాధ ఇంతింతగాదు. బస్సులో వెళ్లడం కంటే నడవలేపోవడ

షట్కూత్ర పథకం వల్ల సమస్య పరిష్కారం కాదు:

ఆంధ్ర, తెలంగాణా సంఘర్ష సమితులవిమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 25: ఢిల్లీలో రూపొందించిన షట్కూత్ర పథకం ఆంధ్ర ప్రదేశ్ వివాదాన్ని పరిష్కరించజాలదని విన్పి ఇక్కడ జరిగిన తెలంగాణా, ఆంధ్ర సంఘర్ష సమితుల అత్యవసర సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

సమావేశానికి రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. వి. ఎన్. రాజా అధ్యక్షత వహించారు.

షట్కూత్ర పథకం రాష్ట్రాన్ని 21 భాగాలుగా చీల్చుతుందని ఆ తీర్మానంలో వివరించారు. ఈ పథకం పదవీవ్యామోహ పరులయిన కాంగ్రెసువాదుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని చేసినదేగాని ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రూపొందించినదికాదని ఆ తీర్మానంలో విమర్శించారు.

సమైక్యతతో ప్రత్యేక రాష్ట్రాలు నిర్మించవలసిందిగా అన్ని వర్గాల వారికి ఆ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

నేటి సమావేశానికి సర్వశ్రీ జూపూడి యజ్ఞనారాయణ, కొమరగిరి కృష్ణమోహన రావు, ఎ. లక్ష్మీనారాయణ, ఎల్. ఎస్. రాజా, వి. రామారావు ప్రభృతులు హాజరయ్యారు.

కొందరు పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు రాష్ట్ర సమస్య పరిష్కారానికి తయారు చేసిన షట్కూత్ర పథకం సమయ కృతతో అన్యాయాన్ని పుష్టిగొన్నుందని శాసన సభలో ఎన్. డి. ఎన్. నాయకుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసరాలురెడ్డి ఇవాళ యిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రం యిప్పుడు రెండు ప్రాంతాలుగా ఉందని, ఈ కొత్త పథకం 21 భాగాలుగా చేస్తుందని ఆయన వివరించారు. ఈ పథకం ప్రజలను మరింత సంకుచిత దోరణులకు దిగజార్చగలదని ఆయన హెచ్చరించారు.

ప్రధానమంత్రి స్వయంగా జోక్యం రాష్ట్ర విభజన చేయాలని ఆయన కోరారు.

షట్కూత్ర పథకంపై బందరులో బంద్‌కు సన్నాహం

బందరు, సెప్టెంబరు 25: ఆరు మాసాల చర్చల అనంతరం బయటపెట్టిన ఆరు సూత్రాల పథకం నీ విధంగాను ఆంధ్ర సమస్య పరిష్కరించదు. పైపెచ్చు ఆంధ్ర కాలి అవమానాలపాలు చేసేందుకు మాత్రమే తోడ్పడుతుందని, ఇందుకు నిరసనగా ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో ప్రదమంగా ప్రారంభం చేసిన బందరులోనే ముందుగా నిరసనా బంద్ నిర్వహించి ఒక బహిరంగ సభ నిర్వహించుకు, యిక్కడ నేర్పాలు చాదుల నాయకులు నిర్ణయం తీసుకున్నారు. ఈ పథకం గురించి ఎలాంటి రక్షణ లేకుండా పూర్తిగా త్రోసివేయాలని ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి సర్వసభ్య సమావేశంవారిని హెచ్చరిస్తూ ఆంధ్ర ప్రంట్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ నేర్పి కృష్ణమూర్తి చెప్పారు.

కృష్ణా ఆంధ్ర ప్రంట్ అధ్యక్షులు (కృష్ణా జిల్లా) వడ్డి రంగారావు ఒక ప్రకటనలో ముక్కోటి ఆంధ్రుల వాంఛను నమ్ముకోయాలని ఢిల్లీలోని పెద్దలు పూనుకున్నా ఉత్తి సాధ్యంకాదని రాష్ట్ర విభజన ఒక్కటే రాష్ట్ర పరిష్కారమని అన్నారు. (స్వ. వి)

కృష్ణాజిల్లా సమైక్య కాంగ్రెస్ వమర్థన

విజయవాడ, సెప్టెంబరు 25: కృష్ణా జిల్లా సమైక్య కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు నిన్న ఇక్కడొక ప్రకటన చేస్తూ "ఆంధ్రప్రదేశ్ సమగ్ర తను కాపాడుతూ ఏ ప్రాంతంవారికి అన్యాయంజరుగనిరీతిలో ఢిల్లీలో నాయకులురూపొందించిన షట్కూత్ర పథకాను ప్రజల ప్రయోజనాలను పరిరక్షించేదిగా ఉంది. మా పార్టీ దీనిని పూర్తిగా సమర్థిస్తున్నది" అని తమ పార్టీ వైఖరిని వెల్లడించారు.

భారత్, రష్యా మైత్రి పటిష్టం కావాలి: బ్రెజ్నెవ్ ఆకాంక్ష

మాస్కో, సెప్టెంబరు 25 : భారత్, రష్యాల మధ్య మైత్రి మరింత పటిష్టం కావడానికి కొత్త పద్యలు గైకొనడం అవసరమని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ తాష్కెంట్‌లో ఒక సభలో మాట్లాడుతూ చెప్పారు.

ఈ చర్యలు ఏమాటనో ఆయన చెప్పలేదు. ఆకురాలు కాలంలో శ్రీ బ్రెజ్నెవ్ భారత్ సందర్శించినప్పుడు ఈ విషయాలు చర్చకు రాగలవని తెలుస్తున్నది.

నిర్యుద్ధసంధి కుదుర్చుకుందామని గత జూన్‌లోనే చైనాకు ఒక ప్రతిపాదన పంపామని కాని పెకింగ్ నుంచి ఇంతవరకు సమాధానం రాలేదని బ్రెజ్నెవ్ వెల్లడించారు.

ఈ ఏడాది రికార్డు స్థాయిలో 460 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి

పూనా, సెప్టెంబరు 25 : ఈ ఏడాది దేశంలో బియ్యం ఉత్పత్తి ఎన్నడూ లేనంత ఎక్కువగా రికార్డు స్థాయిలో ఉండగలదని భావిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ.పి. షిండే విన్న ఇక్కడ పేర్కొన్నారు. ఈ ఏడాది 450 లక్షల నుంచి 460 లక్షల టన్నుల వరకు బియ్యం ఉత్పత్తి జరగగలదని అంచనా వేస్తున్నారు. ఇంతకు క్రితం రికార్డు స్థాయిలో బియ్యం ఉత్పత్తి 1970–71లో 420.8 లక్షల టన్నులు జరిగింది.

ఖరీఫ్ పంట గురించి ఆర్థిక గణాంక విభాగం సేకరించిన అంచనాలను బట్టి ఈ ఏడాది పంటను మదింపు చేయడం జరిగిందని శ్రీ షిండే అన్నారు.

ఆహారధాన్యాలకు వ్యాపారం స్వాధీనం విషయంలో వెనుకంజ వేసే ప్రశ్నే లేదని ఆయన స్పష్టం చేశారు. బియ్యం లోకు వ్యాపారం స్వాధీనం విషయంలో లోపం లేని వివిధ ప్రాంతాలలో వెనుకటి ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని స్వాధీనం కార్యక్రమం ఆలస్యం దశలను సవరించడం మాత్రమే జరిగిందని ఆయన అన్నారు.

—— :o:——

సెప్టెంబర్ 29న చెన్నారెడ్డికి సన్మానం

హైదరాబాద్, సెప్టెంబరు 25: ఆంధ్ర ప్రదేశ్ విభజన ఒక్కటే ప్రస్తుత సమస్యకు పరిష్కారమని పునరుద్ఘాటించిన ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు పోరం నాయకుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి యీ నెల 29వ తేదీన ఇక్కడ పౌర సంఘం తరఫున సన్మానం జరుగుతుంది.

అదే రోజున ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ పోరం కార్యవర్గం ఇక్కడ సమావేశమై రాజకీయ పరిస్థితిని సమీక్షిస్తుందని నేటి రాత్రి ఒక ప్రకటనలో వెల్లడించింది.

—— :o:——

పూనాలో విమాన ప్రమాదం: ఒకని మృతి

పూనా, సెప్టెంబరు 25 : భారతవిమాన దళానికి చెందిన ఒక విమానం ఇక్కడి విమానదళ కేంద్రానికి చెందిన ఒక భవనానికి ఢీ కొనగా ఒక వ్యక్తి వెంటనే మరణించాడు. మరొక వ్యక్తి గాయపడగా అతడిని ఆసుపత్రిలో చేర్చారు.

మరణించిన వ్యక్తి, గాయపడిన వ్యక్తి సైనిక ఇంజనీరింగ సర్వీసుకు చెందిన వారని పేర్కొనబడింది. విమాన చోదకులు సురక్షితంగానే వున్నారు. వీరు స్వల్ప గాయాలు పొందుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది.

—— :o:——

మైసూరు ముఖ్యమంత్రి కారుపై రాళ్ళవర్షం

బెంగుళూరు, సెప్టెంబరు 25: మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఅర్సు ప్రయాణం చేస్తున్న కారు న్ను విద్యార్థులు కురిపించిన రాళ్ల వర్షం బారి నుంచి కొద్దిలో తప్పించుకొన్నారు. శ్రీ అరసు విధాన సౌధకు వెడుతుండగా విద్యార్థులు, ఆయన కారుపై రాళ్లు విసిరారు. అయితే ఈ రాళ్లు శ్రీ అరసు కారు వెనకాల ఉన్న కారుకు తగిలాయి. ఆ కారు వెనుక అద్దాలు బద్దలయినవని శ్రీ అరసు శాసనసభలో చెప్పారు.

—— :o:——

260 మంది పాక్ బెంగాలీల తరలింపు

ఢాకా, సెప్టెంబరు 25 : పాక్ బెంగాలీల తరలింపు కార్యక్రమం నిన్న అరోజున కూడా కొనసాగింది.

నేడు 130 మంది బెంగాలీలు, 130 మంది పాకిస్తానీ పౌరులు స్వదేశాలకు తరలించబడ్డారు.

ఒంగోలు రైల్వేస్టేషన్ సలహా సంఘం

ఒంగోలు, సెప్టెంబరు 25: ఒంగోలు రైల్వే స్టేషను సలహా సంఘం మొదటి సమావేశం యిటీవల జరిగింది. అసిస్టెంటు కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ వి. బి. నాయక్ సమావేశానికి అధ్యక్షత వహించారు. మద్రాసు— హావుర ఎక్స్‌ప్రెస్, జి. టి. ఎక్స్‌ప్రెసు, లలో ఒంగోలు నుండి సీట్ల కోటా కావాలని సభ్యులు కోరారు.

మూల వ్యాధి బాధితులకు! దురద మరియు నొప్పియొక్క యమ బాధ నిముషాల్లో మాయమవుతుంది

అద్వితీయమైన ఫార్ములా అపరేషన్ లేకుండా నేమొలలు ముడుచుకు పోయేటట్లు చేస్తుంది.

న్యూ యార్క్—విజ్ఞాన శాస్త్ర పరిశోధన వల్ల ఒక క్రొత్త నివారణ ఔషధం కనుగొనబడింది. శీఘ్రమైన సందర్భములలో తప్ప అపరేషన్ అవసరం లేకుండానే ఈ ఔషధం మొలలు ముడుచుకు పోయేటట్లు చేస్తుంది. దీనివల్ల ఎందరో మూలవ్యాధి పీడితులకు "అత్యంత ఆశ్చర్యకరమైన స్వస్థతా" చేకూరినట్లు వెలుడువడ్డింది. వైద్యుల పరీక్షల వల్ల ఈ విషయం ధృవపరిచింది. బాధ మరియు దురద నుంచి వెంటనే ఉపశమనం కలిగి మొలలు నిజంగా ముడుచుకు పోయి మాను పట్టుట గమనించ బడింది. "ఇక ముందు మూల వ్యాధి ఒక సమస్య కాదు" అని ఆ వ్యాధి పీడితులు—10 నుండి 20 సంవత్సరాలుగా బాధ పడుతున్నవారు కూడా—ఎంతో ఆశ్చర్యజనకంగా చెబుతున్నారంటే ఆ పరిణామాలు ఎంత సమగ్రమైనవో తెలుస్తుంది! ఇదంతా కూడా నిద్ర పుచ్చే మందులు, మత్తు కలిగించే మందులు లేక ఎక్సిలాంట్లను వాడకుండానే సాధ్యమయింది.

మూలవ్యాధిని నివారించే ఈ క్రొత్త ఔషధం పేరు ప్రిపరేషన్-హెచ్® ఆయింట్‌మెంట్. మొలలు ముడుచుకు పోయేటందుకు పోస్టుకటమే కాక ప్రిపరేషన్-హెచ్. కూడుచేసి, మంట తగ్గించి ఎక్కువ బాధ లేకుండా వికారపు మచ్చేటట్లు చేస్తుంది.

ప్రిపరేషన్-హెచ్ 30 గ్రా. మరియు దాగా ఆరు వచ్చే 50 గ్రా.ల ట్యూబులలో అప్లికేటరు సహితం అన్ని మందుల షాపులలో లభిస్తుంది.

మూల వ్యాధిని గురించిన సమగ్రమైన సమాచారము గల్గిన విన్న పుస్తకము యొక్క ఉచిత ప్రతికి నేడే ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి: రిపోర్ట్‌మెంట్. TP-73 జెఫ్రీ మానర్స్ అండ్ కో. లి. పోస్ట్ ఆఫీసు బాక్స్ 10133, బొంబాయి 400001 ఇండియా.

*Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd. 116 PH-82 Tab

సుస్వాగతం!

పుష్పగిరి జగద్గురు మహాసంస్థాన పీఠాధిపతులు

శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాప్రసింహభారతీ స్వాములు

25 సెప్టెంబర్, మంగళవారం పాతుంట్రం 5 గంటలకు యోగలక్ష్మీ కళ్యాణ మండపం లో జరుగనున్న (9 సి, ఎడ్వర్డ్ ఇలియట్స్ రోడ్, మైలాపూర్, మద్రాసు—4)

నవరాత్రి పూజా మహోత్సవములకు

దయతో విచ్చేస్తున్న సందర్భములో వినయపూర్వక స్వాగతం!

26—9—1973 బుధవారం నుండి 6—10—1973 ఆదివారం వరకు జరుగు నవరాత్రి పూజా మహోత్సవములందు పాల్గొని దేవీ ప్రసాదముతో బాటు శ్రీ స్వామి వారి ఆశీస్సులందు, మహోత్సవములను విజయోత్సవములను

వేదిక్ స్కాలర్ ఎయిడ్ సొసైటీ (రిజిస్టర్డ్)

మద్రాసు—14. (ఫోన్: 84785)

పేద దేశాలకు ఆర్థిక సహాయం ఆవశ్యకత: సంపన్న దేశాలకు మెక్‌నమారా విజ్ఞప్తి

నైరోబి, సెప్టెంబరు 25 : సంపన్న దేశాలు సకాలంలో నిధులు సమకూర్చకపోతే పేదదేశాలకు స్వల్పవడ్డీపై ప్రపంచ బ్యాంకు ఋణాలు ఇవ్వడం అసాధ్యమని బ్యాంకు అధ్యక్షుడు రాబర్ట్ మెక్‌నమారా నిన్న ఇక్కడ నొక్కి వెప్పారు.

ప్రపంచబ్యాంకు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థల మహాసభ నిన్న ఇక్కడ ప్రారంభమైంది. దీనికి 126 దేశాల ప్రతినిధులు హాజరైనారు. ఈ సభలో మెక్‌నమారా మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకు విధిలేక పేదదేశాలకు ఋణసహాయాన్ని నిలిపివేస్తే పేదదేశాలు మరింత అధ్వాన్న స్థితిలో పడగలవని హెచ్చరించారు.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థకు నిధులు సమకూర్చే విషయంలో సంపన్నదేశాలు మొన్న జరిపిన చర్చలు వివరం కావడం పట్ల ఆయన విచారం తెలిపారు.

అమెరికా తన వాటాను తగ్గించాలని భావించింది. ఇతర సంపన్నదేశాలు ఇందువల్ల వెనుకంజ వేస్తున్నాయి. ఈ తర్జనభర్జన ఫలితంగా 75 కోట్లనుంచి నిధి సేకరించే విరుపేదదేశాలు బాగా దెబ్బతిన గలవని చాద్, మారిటానియా, సెనెగల్, అప్పర్ ఒల్టా, సైగల్, మాలి దేశాలలో భయంకరమైన కరువు తాండవిస్తున్నదని మెక్‌నమారా పేర్కొన్నారు. అంతేగాక భారత ఉపఖండంలోని దేశాలుకూడా తెబ్బతిన గలవన్నారు.

ఈ మహాసభకు కెన్యా అధ్యక్షుడు జోమో కెన్యాట్టా ప్రారంభోత్సవం చేశారు.

1974నుంచి 1978 వరకు గల అయిదు సంవత్సరాలకాలంలోపెయ్యి అభివృద్ధి ప్రాజెక్టులకు 2200 కోట్ల డాలర్ల మేరకు ప్రపంచ బ్యాంకు బృందం ఋణంగా యివ్వాలని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ రాబర్ట్ మక్‌నమారా నిన్న లక్ష్యంగా నిర్ణయించారు.

అయితే బ్యాంకు సభ్య దేశాలలో నివసిస్తున్న 80 కోట్ల మంది ప్రజల పూర్తి దారిద్ర్యానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి రూపొందించిన ప్రాజెక్టులు, విధానాలకు ఆర్థిక సంబంధమైన సహాయం కన్నా యితోధిక ప్రాముఖ్యమున్నదని ఆయన యిక్కడ ప్రపంచ బ్యాంకు, దాని అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ ద్రవ్య నిధి వార్షిక సమావేశంలో పేర్కొన్నారు.

చిన్న కమతందారు ఉత్పత్తి శక్తి పెంపుదల, భూమి కౌలు సంస్కరణల సత్వర అమలు, చర్యలకు శ్రీ మక్‌నమారా వివరించారు. వ్యవసాయ అవసరాలకు బ్యాంకు బృందం యిచ్చే ఋణాలలో 70 శాతంలో చిన్న రైతుకు సంబంధించిన భాగం ఉంటుందని ఆయన తెలిపారు.

రానున్న అయిదు సంవత్సరాల కాలంలో బ్యాంకు బృందం 440 కోట్ల డాలర్లు వ్యవసాయం కోసం వెచ్చించగలదని భావించబడుతున్నదని ఆయన అన్నారు. వ్యవసాయ కార్యకలాపాలన్నింటికీ బ్యాంకు బృందం మద్దతు లభించగలదని ఆయన హామీ యిచ్చారు.

బియ్యంటోకు వాణిజ్యం స్వాధీనం: రాష్ట్రపతికి సి. పి. ఐ. విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 25: సి. పి. ఐ. ప్రతినిధివర్గం ఒకటి నిన్నిక్కడ రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకుని బియ్యం టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, లెవీ పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

ప్రభుత్వంతో సహకరించే రైతులకు ప్రోత్సాహం కలుగజేయాలని, రైతులకు తేలిక అయిన షరతులతో పరపతిని అభివృద్ధి జేయాలని, ఎరువులు మొదలయినవాటిని కంట్రోలు ధరలకు అందజేయాలని వారు కోరారు. బియ్యాన్ని కిలో రూపాయికి అమ్మాలని రాష్ట్రమంతటా ప్రజలు కోరుతున్నారని అన్ని పట్టణాలలోను చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టాలని వారు పేర్కొన్నారు. ఈ ప్రతినిధివర్గంలో డాక్టర్ రాజబహదూర్ గౌర్, శ్రీ ఎం. ఐ. ఎస్. కవర్గీ, శ్రీ ఎస్. గిరిప్రసాద్, శ్రీ వై. విజయకుమార్ ఉన్నారు.

గుంటూరులో మహిళల ప్రదర్శన

గుంటూరు, సెప్టెంబరు 25 : భారతీయ జనసంఘం గుంటూరు మహిళాశాఖ వారు ప్రభుత్వ ఆర్థిక విధానానికి అధిక ధరలకు నిరసనగా నిన్నఇక్కడ తాలూకా కార్యాలయం వద్ద ప్రదర్శన జరిపారు.

ఈ సందర్భంగా శ్రీమతి జాపూడి హైమవతి సహా 20 మంది మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

జిల్లా విద్యా శాఖాధికారి పకటన

గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎం. వి. వెంకటరెడ్డి నిన్న ఒక ప్రకటన చేస్తూ కర్నూలు ప్రభుత్వ సిల్వర్ జూబ్లీ కళాశాలలో బి. ఏ., బి. ఎస్. సి., బి.కాం. లకు ప్రవేశం నిమిత్తం గుంటూరు మాజేటి గరవయ్య హైస్కూలులో అక్టోబరు 12, 13 తేదీలలో ఎంట్రెన్సు పరీక్షలు జరుగుతాయని పి. యు. సి.లో 50 శాతం పైగా మార్కులు వచ్చిన వారే ఈ పరీక్షలకు అర్హులని తెలియ జేశారు. (స్వ.వి.)

వ్యవసాయరంగంలో భారతీయ బ్యాంకుల కృషి: ఆఫ్రికా ప్రతినిధి బృందం ప్రశంస

విజయవాడ, సెప్టెంబరు 25: ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలనుంచి నేర్చుకున్న విషయాలను అమలు చేయటంలోను వ్యవసాయరంగంలో బ్యాంకులను సహకార సంస్థలను వినియోగించుకోవడంలోను భారతదేశం నుంచి ప్రగతి సాధిస్తున్నది అని తాము యిక్కడకు వచ్చి తెలుసుకున్నామని నిన్న సాయంకాలం ముగ్గురు పశ్చిమాఫ్రికా దేశాల సహకార మార్కెటింగ్ రంగాలలో నిపుణులయిన ప్రతినిధులు ప్రశంసించారు.

వ్యవసాయరంగంలో బ్యాంకింగ్‌పై హైదరాబాద్‌లో జరుగుతున్న సదస్సుకు వీరు వచ్చారు. ప్రపంచ ఆహార సంస్థతో కలసి భారతదేశం స్టేట్ బ్యాంకు, రిజర్వు బ్యాంకుల సహకారంతో ఏర్పాటుచేసిన యీ సదస్సుకు వచ్చిన 11 మంది ఆఫ్రికన్‌లలో నిన్నిక్కడకు నైజీరియా వ్యవసాయ మంత్రిత్వ శాఖలో సహకార సంస్థలు ఋణసదుపాయములు మార్కెటింగ్ విభాగాల డైరెక్టర్ అయిన శ్రీ టోవే నైజీరియాలో వ్యవసాయాభివృద్ధి శాఖలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అయిన శ్రీ జె. సి. యు. ఏమె, సియర్రాలియోన్ దేశపు సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ ఇ. సి. జె. బి. విలియమ్స్‌లను నిన్న సాయంకాలం స్థానిక బ్యాంకర్స్ క్లబ్‌వారు సత్కరించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ విజయవాడ జాతీయ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు స్వయం ఉపాధి పథకాలకు ఇతోధికంగా దోహదిస్తున్నందుకు వాటిని ఎంతగానో అభినందించారు. భారతదేశం వ్యవసాయ సహకార మార్కెటింగ్ రంగాలలో సాగిస్తున్న కొత్త కార్యక్రమాల తీరుతెన్నులను ఆయన విదేశీ ప్రతినిధులకు వివరించారు.

ఉత్పత్తి రంగాన్ని మార్కెటింగ్ రంగంతో సరిగ్గా జత చేయకపోతే సహకార రంగం బ్యాంకుల రంగం కూడా విఫలమవుతాయని సహకార సంస్థలను జెర్సీఆవుల వలె భావించి పాలుపిండుకున్నట్లు పిండుకు త్రాగేస్తే ప్రయోజనం శూన్యమవి ఆయన హెచ్చరించారు.

విదేశీ ప్రతినిధులు తమ దేశాలలో యిప్పుడిప్పుడే వ్యవసాయ రంగంలో ప్రదుత్వ అజ్మాయిషీలో సహకార సంస్థలు, బ్యాంకులు, మార్కెటింగ్ సొసైటీలు అభివృద్ధి పొందుతున్నాయని భారత్‌లాంటి పెద్దదేశం నుంచి తాము కొంత అనుభవాన్ని తెలుసుకువిపోతున్నామని వివరించారు. శ్రీ వి. వి. రావు బ్యాంకర్ల క్లబ్ అధ్యక్షులు స్వాగతం పలికారు. శ్రీయుతులు డి. ఎస్. మూర్తి (ఆంధ్ర బ్యాంకు) సుబ్బారావు (స్టేట్ బ్యాంకు) గుజరాత్‌రాష్ట్ర సహకార బ్యాంకు అహమ్మదాబాద్ మానేజర్ ప్రతినిధి వరం సభ్యుడు శ్రీ పి. సి. మెహ్రాలు ప్రసంగించారు,

ఈ బృందంలో యింకా శ్రీయుతులు ఏ ఎం ఎం శర్మ(మహారాష్ట్ర)రాష్ట్రంలో రిజర్వుబ్యాంకు శాఖ అధికారి డా: ఆర్. యస్. సార్లే (పూనా బ్యాంక్ ఆఫ్ యిండియా) శ్రీ పి సుబ్బారావు (స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్) శ్రీ సి. జి. కృష్ణమూర్తి (రిజర్వు బ్యాంకు శాఖ హైదరాబాద్) శ్రీ పి. కోటయ్య(వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థ హైదరాబాద్ డిప్యూటీ జైరెక్టర్) లున్నారు. బ్యాంకర్ల క్లబ్ కార్యదర్శి శ్రీ పారివిటల్ తమ క్లబ్ లక్ష్యాలను వివరించి వందన సమర్పణ చేశారు.

ఐ డి ఎ. నిధుల భర్తీపై మెక్‌నమారా హెచ్చరిక: వర్ధమానదేశాల హర్షం

నైరోబి, సెప్టెంబరు 25 : అంతర్జాతీయ అభివృద్ధి నిధి (ఐ. డి. ఎ) నిధులను భర్తీ చేయడం విషయంలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ రాబర్ట్ మక్‌నమారా అవలంబించిన గట్టి వైఖరిపట్ల ప్రపంచ బ్యాంకులోని వర్ధమానదేశాల ప్రతినిధి వర్గాలు నేడు హర్షం తెలిబుచ్చాయి.

వందలిచ్చే సంపన్న దేశాలు శాసనసంబంధమైన చర్యను వచ్చే జూన్ నాటికి పూర్తిచేయకపోతే, ఐ. డి. ఎ. నిధుల నాల్గవ భర్తీ 1974 జూలై 1వ తేదీకి అమలులోకి రాదని, పలితంగా ఐ. డి. ఎ. కార్యకలాపాలు అంతమైపోతాయని నిన్న యిక్కడ జరిగిన ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి వార్షిక సమావేశంలో శ్రీ మెక్‌నమారా చెప్పివున్నారు.

తమ అభివృద్ధి కార్యక్రమాల కోసం ఐ. డి. ఎ. సహాయం మీద ఆధారపడే దేశాలకు ఈ ఆలస్యంవల్ల "వినాశకరమైన" పరిణామాలు సంభవించగలవని ఆయన తాము ముందుగా వ్రాసితెచ్చుకున్న ప్రసంగాన్ని పక్కన పెట్టి మాట్లాడుతూ హెచ్చరించారు. ముఖ్యంగా భారీ జనాభాగల భారత్, ఇండొనీషియా, బంగ్లాదేశ్ వంటి దేశాలు, దుర్భిక్షం లేదా వరదలవల్ల బాధపడుతున్న పాకిస్తాన్ వంటి దేశాలు, ఆఫ్రికాలోని దేశాలు దీనికి గురి అవుతాయని ఆయన అన్నారు.

ఐ. డి. ఎ. విషయంలో తన బాధ్యతలు నెరవేర్చడానికి అమెరికా వెనుక ముందాడుతున్నందున శ్రీ మెక్‌నమారా చేసిన ప్రకటన సాహసోపేతమైనదని ప్రతినిధివర్గాలు భావించాయి. ఆయన వ్యాఖ్యానంవల్ల ఐ. డి. ఎ. నిధుల భర్తీకి త్వరితగతిన అమెరికా ఆమోదం లభించగలదని వారు ఆశిస్తున్నారు.

ద్రవ్యసంస్కరణ

దేశాల ఆర్థికంగా తమకు గల సర్వసత్తాక ప్రతిపత్తిలో కొంత భాగాన్ని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐ. ఎం. ఎఫ్)కు ధారాదత్తం చేసే కొత్త ప్రపంచ ద్రవ్య సంస్కరణ స్థూల స్వరూపం నిన్నటి సమావేశంలో ప్రవేశ పెట బడిన నివేదికలో రూపొందింది.

ద్రవ్య సంస్కరణపై ఒప్పందం వచ్చే జూలై నెలాఖరులోగా జరగాలని నిన్న అంగీకరించిన 20 దేశాల సంఘానికి చెందిన ఆర్థిక మంత్రులు కొత్త వ్యవస్థలోని కీలకాంశాలలో పెక్కింటిపై అంగీకారానికి రావలసి ఉన్నప్పటికీ, బృందం కలుదల చేసిన పత్రం రానున్న దశాబ్దంలో ప్రపంచంలో చెల్లింపులు ఎలా జరుగుతాయన్న దానికి కొన్ని సూచనలిచ్చింది.

నివేదిక ప్రకారం కొత్త వ్యవస్థలో ఉండేకొన్ని ముఖ్యాంశాలివి : స్థిరమైనవే అయినప్పటికీ, సర్దుబాటుకు వీలయ్యే మారకం విలువలు, సమతూకం ఉంచని లేదా అవసరమైన సర్దుబాటు చెయ్యని దేశాలకు జరిమానాలు.

రిజర్వు ఆస్తికి, వ్యవస్థ కొలతబద్ధకు ప్రత్యేక స్వీకరణ హక్కులు (ఎస్. డి. ఆర్) ప్రాతిపదికగా ఉంటాయి. బంగారాన్ని దశలవారీగా తొలగిస్తారు.

మారకం విలువల్లో మార్పులు లేదా యితర సర్దుబాటుల నుంచి రక్షణ నివ్వగల విదేశీ మారకం కంట్రోళ్ల తొలగింపు

సంపన్న దేశాల నుంచి బీద దేశాలకు వనరులు నిజంగా బదలాయించబడడానికిచర్యలు.

బియ్యంటోకు వాణిజ్యం స్వాధీనం: రాష్ట్రపతికి సి. పి. ఐ. విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 25: సి. పి. ఐ. ప్రతినిధివర్గం ఒకటి నిన్నిక్కడ రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకుని బియ్యం టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, లెవీ పద్ధతిని ప్రవేశపెట్టాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

ప్రభుత్వంతో సహకరించే రైతులకు ప్రోత్సాహం కలుగజేయాలని, రైతులకు తేలిక అయిన షరతులతో పరపతిని అభివృద్ధి జేయాలని, ఎరువులు మొదలయినవాటిని కంట్రోలు ధరలకు అందజేయాలని వారు కోరారు. బియ్యాన్ని కిలో రూపాయికి అమ్మాలని రాష్ట్రమంతటా ప్రజలు కోరుతున్నారని అన్ని పట్టణాలలోను చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టాలని వారు పేర్కొన్నారు. ఈ ప్రతినిధివర్గంలో డాక్టర్ రాజబహదూర్ గౌర్, శ్రీ ఎం. ఐ. ఎస్. కవర్గీ, శ్రీ ఎస్. గిరిప్రసాద్, శ్రీ వై. విజయకుమార్ ఉన్నారు.

గుంటూరులో మహిళల ప్రదర్శన

గుంటూరు, సెప్టెంబరు 25 : భారతీయ జనసంఘం గుంటూరు మహిళాశాఖ వారు ప్రభుత్వ ఆర్థిక విధానానికి అధిక ధరలకు నిరసనగా నిన్నఇక్కడ తాలూకా కార్యాలయం వద్ద ప్రదర్శన జరిపారు.

ఈ సందర్భంగా శ్రీమతి జాపూడి హైమవతి సహా 20 మంది మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

జిల్లా విద్యా శాఖాధికారి పకటన

గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎం. వి. వెంకటరెడ్డి నిన్న ఒక ప్రకటన చేస్తూ కర్నూలు ప్రభుత్వ సిల్వర్ జూబ్లీ కళాశాలలో బి. ఏ., బి. ఎస్. సి., బి.కాం. లకు ప్రవేశం నిమిత్తం గుంటూరు మాజేటి గరవయ్య హైస్కూలులో అక్టోబరు 12, 13 తేదీలలో ఎంట్రెన్సు పరీక్షలు జరుగుతాయని పి. యు. సి.లో 50 శాతం పైగా మార్కులు వచ్చిన వారే ఈ పరీక్షలకు అర్హులని తెలియ జేశారు. (స్వ.వి.)

ఫోలిటియాన్ కొంబి

ప్రతిపై వచ్చే అన్ని పీడ పురుగులను ముఖ్యంగా ప్రత్తి, కాయను తొలిచే పురుగులను అమోఘంగా అరికట్టి, తక్కువ విషప్రమాదం గల కీటకనాశిని.

- మిక్సు డ్రోయర్‌తో తడ్డలను పీల్చినది.
- ప్రత్తికాయను తొలిచే పురుగును, ప్రత్తిపై వచ్చేఇతర, పీడ పురుగులను చెంబనే అరికట్టుటమే కాక, ఎత్తుకు కాంతం పెరిగి పనిచేస్తుంది.
- ఎర్రతెగులను తగ్గించుట.

ఫోలిటియాన్ కొంబి పురుగు ప్రత్తి పై వాడే ముందు ఆర్థికంగా క్రిమినాశక పంటలు—

ఫోలిటియాన్ (పెనిట్రాథియన్), డి.డి.టి.లు కలిపి అందుబాటులో 'కాంబి-ప్రోడక్ట్'ను వుంచే విశిష్టగుణము అన్ని దీనికి వున్నాయి

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారకమందులు

ది ఆల్ ఇండియా ఆర్యవైశ్యసమాజంవారి పకటన

రిజిష్టరు ఆఫీసు : 177, నేతాజీ సుభాష్ చంద్రబోస్ రోడ్, మద్రాసు—600001.



ఆర్యవైశ్య భగవత్ భగవత్ భక్తాదులెల్లరకు తెలియజేయడం మనగా, పై సమాజమువారు (తిరుపతి) తిరుమలలో 29—9—73 మొదలు 7—10—73 వరకు జరుగు శ్రీవారి బ్రహ్మోత్సవమునకు పై సమాజమువారి రామానుజ కూటమునందు 9 రోజులు రెండు వేళల తదియారాధన (లేక సమారాధన) జరుపబడును గాన ఆర్యవైశ్య శ్రీ పురుషులు యావన్మంది విధేయ వలయునని కోరుచున్నాము.

చందాలు సమాలుచేయుటకు బయటపూర్ణతు సమాజం గుమాస్తాలనుగాని, మరి మా యిలాకావారిని ఎవ్వరినిగాని పంపించలేదు. గనుక భక్తాదులు గమనించి, యితరులు ఎవరువచ్చి పై సమాజం పేరున చందాలు అడిగినా యివ్వకూడదు అను విషయం యిందుమూలముగా తెలియపరచడమైనది. యితరులకు యిచ్చి మోసపోవేదు. గనుక విరాళములు లోపంగు వారు పై అడ్రసుకు పంపించవలెను.

గౌరవ కార్యదర్శి : అధ్యక్షులు :
బాపిశెట్టి ఆనందంశెట్టి పరిమూర్తి భూషణం, మగుజ వింకాపుజీ
వావెళ్ళ సంపత్తుశెట్టి

రెండు రైళ్లపై సిఘా విభాగం దాడులు : 16 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 25 : బజార్ రైల్వేస్టేషన్‌లో ఒక పాసింజర్ రైలుపై సిఘా విభాగంవారు ఈ నెల 21న దాడిచేసి, మహారాష్ట్రకు దొంగచాటుగా రవాణా చేయబడుతున్న 7.56 క్వింటాల్స్ బియ్యం స్వాధీనపరచుకున్నారు. ఈ సందర్భంగా ముదోక్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

అదేరోజున షకిరాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ఒక పాసింజర్ పై దాడిచేసి మహారాష్ట్రకు దొంగతనంగా రవాణా అవుతున్న 9 క్వింటాల్స్ ఆహారధాన్యాలను పట్టుకున్నారు.

అదేరోజున నిజామాబాద్‌లో ఆహారధాన్యాలను, ఒక దుకాణంపై సిఘా విభాగంవారు దాడిచేసి, వివిధ నిబంధనలను ఉల్లంఘించినందుకు 48 క్వింటాల్స్ మొక్కజొన్న, 113 క్వింటాల్స్ జొన్న స్వాధీనపరచుకున్నారు. ఈ దుకాణం యజమానిని అరెస్టుచేసి, కేసు పెట్టారు.

రాయదుర్గ తాలూకాలో నలుగురు అరెస్టు

అనంతపురంజిల్లాలోని రాయదుర్గ తాలూకా కనేకల్ గ్రామంలో నలుగురు ఇళ్లపై సిఘా విభాగం వారు ఈ నెల 21న దాడిచేసి, అక్రమంగా నిల్వచేసిన 311 క్వింటాల్స్ సజ్జలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నలుగురిని అరెస్టుచేసి, కేసులు పెట్టారు.

అదే తాలూకాలోని లాల్‌బహదూర్‌నగర్‌లో 22న ఒక దుకాణంపై దాడిచేసి అక్రమంగా నిల్వ చేయబడిన 292 బస్తాల సజ్జను స్వాధీనపరచుకున్నారు.

ఆత్మకూరులో ఒక వ్యక్తి అరెస్టు

అదేరోజున నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు పట్టణంలో సిఘా విభాగం వారు రెండు ఇళ్లపై దాడి జరిపి, అక్రమంగా నిల్వ చేయబడిన 60 క్వింటాల్స్ బియ్యం—1.86 క్వింటాల్స్ నూకలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకవ్యక్తిని అరెస్టుచేసి కేసు పెట్టారు.

పై అన్ని సందర్భాలలోను స్వాధీనం చేసిన కొన్నఆస్తులను భుక్తం చేసికోవడానికి చర్యలను తీసుకుంటున్నారు

— — ::— — —

వరంగల్ కలెక్టరుపై ఆరోపణలు ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 25 : వరంగల్ జిల్లాకలెక్టర్ శ్రీ మాధవరావు జిల్లాలో నక్సలైట్‌లను ప్రోత్సహిస్తున్నారంటూ మాజీ మంత్రి శ్రీ తిప్పరంగం హయగ్రీవాచారి నాయకత్వంలో కొందరు జిల్లా కాంగ్రెస్ సభ్యులు ఇటీవల చేసిన ఆరోపణను ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ జాతుల సంక్షేమ సంఘం నేడొక పత్రికా ప్రకటనలో ఖండించింది.

"ఈ ఆరోపణలు చేసిన రాజకీయవాదులు జిల్లాప్రజలతో తమమాటచెల్లుబడికావడంలేదనే నిస్పృహతో పేద ప్రజలకు పెద్దఎత్తున పరిపాలిస్తున్న కలెక్టరు నక్సలైట్లను ప్రోత్సహిస్తున్నారనేవిచిత్రపు ఆరోపణలు చెయ్యడంలో హేతువు ఏమీలేదు. న్యాయానికి వ్యతిరేకంగా పనిచేయకపోతున్నాడనీ, తమ రాజకీయవైఖరి పనికిరాదనుకుంటే, ఒత్తిడులకు ఈ అధికారి లొంగడం లేదనేదే వారిబాధ అని ఈ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ నాగయ్య నిశితంగా విమర్శించారు.

కలెక్టరుపైన సేకరించిన ఆరోపణలతో కూడిన ఒక వినతిపత్రాన్ని ఈ నాయకులు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి సమర్పించదలచగా శ్రీ నాగయ్య ప్రస్తావిస్తూ దారిద్ర్యంతో హీనపు జీవితాలు గడుపుతున్న కోట్లాది పేద ప్రజలకు అందుబాటులోనే శ్రీగిరి ఇటువంటి వినతిపత్రాలకు విలువ నివ్వకుండా నిష్పక్షపాతమైన పాలనసాగించడములో కలెక్టరుకు స్వేచ్ఛ నివ్వాలనీ సంఘం విజ్ఞప్తి చేసింది.

గవర్నర్ సంబోధారు శ్రీ హెచ్.సి.వరీన్ కలెక్టరుకు స్వార్థపరశక్తుల నుంచి తగిన రక్షణ ఇవ్వాలని కూడా అర్థించింది.

షట్పాత్ర పథకం : గుంటూరుజిలా బలహీన వర్గాల కాంగ్రెస్ మద్దతు

తెనాలి, సెప్టెంబరు 25 : గుంటూరు జిల్లా బలహీన వర్గాల, మైనారిటీల కాంగ్రెసు కార్యకర్తలు మొన్న ఇక్కడ శ్రీ డి. సుందరశనం అధ్యక్షతను సమావేశమై, షట్పాత్ర పథకానికి మద్దతు ప్రకటించారు. శ్రీయుతులు మన్నవజోసెఫ్, కొండమూరి జోసెఫ్, అత్తోట రత్నకవి, లాడిబోయిన మల్లయ్య, ఆలపాటి ధర్మారావు, కాళిదాసు కోటేశ్వరరావు శ్రీమతి డి. రాజమ్మ కుమారి డి. కోటేశ్వరి ప్రభృతులు మాట్లాడారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada.
Phones: 75667 & 75226.

74లో కేంద్ర ప్రభుత్వ సెలవు దినాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25 : 1974లో తమ కార్యాలయాలకు కేంద్ర ప్రభుత్వం పది సెలవు దినాలను ప్రకటించింది.

జనవరి 5— బర్త్‌డే, 26— రిపబ్లిక్ డే, ఫిబ్రవరి 3 — మోహరం, ఏప్రిల్ 12 గుడ్‌ఫ్రైడే, మే 6— బుద్ధపూర్ణిమ, ఆగస్టు 15 — స్వాతంత్ర్యదినం, అక్టోబరు 2 గాంధిజయంతి, నవంబర్ 29— గురునానక్ జయంతి — దీపావళి 25 — క్రిస్టమస్.

ఢిల్లీలోని కార్యాలయాలను నలో ఏడు రోజులపాటు—మహాశివరాత్రి—హోలీ, రామనవమి, మహావీర్‌జయంతి, దసరా (2రోజులు) దీపావళినాడు కూడా మూసివేస్తారు.

హోసూరులో శ్రీప్రకాశం శతజయంత్యుత్సవం

హోసూరు, సెప్టెంబరు 25: హోసూరు తాలూకా ఆంధ్ర సాంస్కృతిక సమితి ఆధ్వర్యములో నెల 29 నయిక్కడ శ్రీప్రకాశం పంతులుగారి శత జయంత్యుత్సవము జరుగనుంది. సభకు శ్రీ ఎన్. సి. వంగ్రలాల్ నాయుడు అధ్యక్షత వహిస్తారు.



సెప్టెంబర్ 28 విడుదల!
విజయవాడ : శేషమహల్ A/c
రాజమండ్రి : ఊర్వశి A/c
గుంటూరు : నాజ్ అప్సర A/c
విజయనగరం: కల్పన థియేటర్
మచిలిపట్నం: నవకళ థియేటర్
12-10-73 నుండి
వైజాగ్ : జగదాంబ TOMMM-A/c

తప్పక చూడండి!
సుందరాంధ్ర ... శ్రీ దుర్గా మహాల్‌లో
197 వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు
నిర్మాత: కె. రాఘవ
కథ, మాటలు, స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
వాసరి నారాయణరావు
తారకరామ బోజన్

ఆంధ్రసచిత్రవారపత్రిక చదవండి!

సెప్టెంబర్ 28 విడుదల!

ఆంధ్రులందరినీ ఆకర్షించి ఆనందతోలికలతో ఊలలాడించే చిత్రం! ఔత్సాహికులకు ఆదర్శగాయిని... సంగీతప్రియులకు మధుర గాయిని..... పద్మశ్రీ భానుమతి అందించిన మరొక కానుక!

భరణి పిక్చర్స్
విచిత్ర వివాహం
సమర్పణ: శ్రీమతి భానుమతి రామకృష్ణ
నవయుగ

1 నేటిరాత్రి 9—30 నిలకు వివిధ భారతిలో "విచిత్ర వివాహం" ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

2, (i) అపూర్వాహిక చిత్రకారులకు గొప్ప అవకాశము :— జీవితమును ప్రతిబింబింపచేస్తు ఆధునిక చిత్రకళారీతులలో తైల వర్ణ చిత్రములు

(ii) ఆధునిక చిత్ర కళారీతులలో రిప్రజంటేషనల్ మరియు నాన్ రిప్రజంటేషనల్ కట్ కలర్స్ పద్దతిన వేసిన మూడు రంగుల పోస్టర్ల డిజైన్లు.

(iii) ఆధునిక నైరూప్య పద్దతిలో 2/3 రంగులలో రేపర్సు డిజైన్లు కావలెను

వివరములకు :— ఎకాడమీ ఆఫ్ ఆర్ట్స్ క్లబ్, మధుకుటీర్, విజయవాడ : 520010.

భార్యకుగంధమిచ్చి తనపెళ్ళికే ఆహ్వానిస్తుంటే ఆమెఎలాసహిస్తుంది!!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
పల్లెటూరిబావ
నిర్మాత: ఎ.వి. సుబ్బారావు
దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ
సంగీతం: తాతినేని చలపతిరావు
నవయుగ వారం



పాలన పోషణ సరిగా చెయ్యండి
పిల్లలకు బోర్నవిటా ఇవ్వండి!

చదువులలో సర్వశ్రేష్ఠత...ఆటలలో అగ్రగణ్యత

చదువుల్లో ఆటల్లో హరింపు అయే శక్తిని పిల్లలకు తిరిగి సమకూర్చక పోతే వారి మానసిక శారీరక వికాసానికి ఆటంకం కలుగుతుంది. ప్రతి దినం వారు బోర్నవిటా త్రాగటం వలన పిల్లల శక్తి పెరుగుతూ ఉంటుంది. పుష్టికరమైన కోకో, పాలు, మాల్ట్ మరియు పంచదారలతో తయారైన బోర్నవిటా రుచికరమైనది.

పోషకమైన బోర్నవిటాలో కోకో ఉన్నది. అది ఆరోగ్యకరం, రుచికరం కూడా.

శక్తి, ఉత్సాహం మరియు రుచికోసం క్యాడబరీస్ బోర్నవిటా!

OBM 0449 TEL

దేవుడు లేడన్నాడు.... 29 9/73
మానవుడు దేవుణ్ణి గెలిచాడు న్యూట్రోనా
జీవితమనే తెరమరుగున, మాయలో మజా వున్నదన్నాడు
ప్రభాత్ పిక్చర్స్,
నిర్మాత, దర్శకుడు: సురభి దుర్గారావు.
సంగీతం: అశ్వత్థామ....
శ్రీ కనకదుర్గ మహిమ

ఒక పిలుపుతో అమ్మపలికింది.....
భగవంతుడు భక్తుని పరీక్షించాడు...
అమ్మ మహిమతో హంతమారిపోయాడు...
నిడదవోలు: విజయలక్ష్మీ మూవీస్ వైజాగ్: బి.యస్.ఆర్
శ్రీ కనకదుర్గ వైభవము
(ఈస్ట్‌మన్ కలర్)
ఆంధ్ర: అన్నపూర్ణా లిమిటెడ్...
దర్శకత్వం: పి.డి. ప్రసాద్...
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు